ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 108

విజయవాడ, అక్టోబరు 20, 1975 సోమవారం

4 పేజీలు
25 పైసలు

ఉదయం 122981

ఉచితంగా జీవమార్గం

ముచ్చటైన మూడు రంగుల ముఖచిత్రంతో అందముగా ముద్రించబడిన "జీవమార్గం" అనే పుస్తకం మీరు ఉచితంగా కావాలనుకొంటే మీ చిరునామా మాకు తెల్పండి. పోస్టు ఖర్చులు మేమే భరించి మీకా అందమైన పుస్తకాన్ని ఉచితంగా పంపుతాము.

ఫార్ కార్నర్స్, పోష్టుబాక్సు 315.
FAR CORNERS. విజయవాడ-2.

ఘంటచుట్టలు
శ్రేష్ఠమైనవి

ఎందుకంటె ఇవి ఇతరచుట్టలపలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా బయటకు పోనీయక మీ జీర్ణశక్తికి తోడ్పడును.

రేవతి టుబాకో కంపెనీ, గౌలిగూడ, హైద్రాబాద్ (A.P)

పెట్రోలియం ఉత్పత్తుల వాడకంలో పొదుపు. ఆంక్షలు కొనసాగింపు: కేంద్రం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 19— క్రూడాయిల్ దరలు తీవ్రంగా పెరిగిన దృష్ట్యా పెట్రోలియం ఉత్పత్తుల వినియోగాన్ని అదుపుచేయాలని, పొదుపుగా వాడుకోవాలని పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వ శాఖ విజ్ఞప్తిచేసింది.

పెట్రోల్ ఉత్పత్తుల వినియోగం తగ్గించడంలోను, దుబారాను నివారించి, పొదుపుచేయడంలోను వినియోగదారులు సహకరించాలని అధికార ప్రకటనలో కోరారు.

ప్రభుత్వం గతకొంది నెలలుగా తీసుకున్న ఆర్థిక, క్రమబద్ధమైన చర్యలు పెట్రోల్ ఉత్పత్తుల వాడకం 1974 స్థాయిలోనే వుండడానికి తోడ్పడినవని ప్రకటనలో పేర్కొన్నారు.

క్రూడాయిల్ దరలు ఈ ఏడాది తీవ్రంగా పెరిగినప్పటికి, దేశంలో ఎక్కడా కూడా కొరత పరిస్థితి రావియలేదని మంత్రిత్వ శాఖ తెలిపింది.

ఈ ఏడాది వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగినప్పటికీ, పెట్రోల్ వినియోగం 1974 లోకన్న తక్కువ. పరిశ్రమలకు ముఖ్యావసరమైన పర్నెస్ ఆయిల్ వినియోగంకూడా గత ఏడాదికన్నా పెద్ద ఎక్కువగా ఏమీ పెరగలేదు.

బొగ్గు ఉత్పత్తి పెరగడంవల్ల పరిశ్రమలు పర్నెస్ ఆయిల్‌కు ప్రత్యామ్నాయంగా బొగ్గును వాడడంవల్ల ఇది సాధ్యమైంది.

ఈ ఏడాది మొదటి ఎనిమిది నెలలో నాఫ్తా, హైస్పీడ్ డీజిల్ ఆయిల్ వినియోగం, గత ఏడాది అదే కాలంతో పోల్చితే పెరిగింది.

దుర్బల వర్గాల సంక్షేమ కృషికి అన్నివర్గాలతోడ్పాటు

వైమనస్య వాతావరణం ఏర్పడకుండా చూడాలని ప్రధాని శ్రీమతి గాంధి ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 19—దళితజాతుల సముద్ధరణకు వివిధ కార్యక్రమాలను అమలుపరచడంలో సంఘర్షణా వాతావరణం ఏర్పడకుండా చూడవలసిందిగా విన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వాధికారులను హెచ్చరించారు. అట్టి వాతావరణం ఏర్పడితే ఉత్పత్తికి భంగకరం కాగలదని ఆమె స్పష్టం చేశారు.

ఎ. ఐ. సి. సి., ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు చెందినషెడ్యూల్డు తరగతులు, వెనుకబడిన వర్గాల విభాగాల కన్వీనర్లు, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల షెడ్యూల్డు జాతుల సంక్షేమ శాఖ మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల కార్యదర్శుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి ఇట్టి ఉద్బోధ చేశారు.

తన కార్యక్రమాల నిర్వహణలో సాధ్యమైనంతవరకు అన్ని వర్గాల సహకారాన్ని పొందడానికి కాంగ్రెసు ప్రయత్నిస్తూవస్తున్నదని, ముఖ్యంగా షెడ్యూల్డు జాతులు, వెనుకబడినవర్గాల సంక్షేమానికి ఉద్దేశించిన కార్యక్రమాలను నిర్వహించడంలో ఈ విషయమై కాంగ్రెసు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని శ్రీమతి గాంధి విశదం చేశారు.

ఈ విషయాన్ని గురించి తాను ప్రత్యేకంగా ప్రస్తావించడానికి కారణం లేకపోలేదని, ఉత్తరప్రదేశ్‌లో హరిజనసంక్షేమ పథకాలు కూడా అమలుజరగకముందే అక్కడ సంఘర్షణ వాతావరణం ఏర్పడుతున్నదని. అందుచేత అక్కడ అసలు కార్యక్రమాన్ని కొనసాగించడానికే అనుమతి ఇవ్వడం లేదని, ఇట్టి ధోరణి హరిజనులకు మాత్రమేకాక ప్రతివ్యక్తికి కూడా హానికరమైనదని ప్రధాని ఉద్బోధించారు.

దుర్బల స్థితిలోవున్న ప్రజల సంక్షేమ కృషిని నిర్వహించడంలో అన్నివర్గాల తోడ్పాటును పొందడం అవసరమని శ్రీమతి గాంధి నొక్కి వక్కాణించారు.

ఇది జాతీయ ఉద్యమం కావాలని, రాజకీయ విభేదాలు కూడా విస్మరించాలని ఆమె విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెసులో నిర్మాణ కార్యక్రమ విభాగాన్ని ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలని శ్రీమతి గాంధి సూచించారు.

ప్రపంచంలో రోడ్ ప్రమాదాలు

జినీవా, అక్టోబరు 19— ప్రపంచంలో ప్రతి ఏటా రోడ్ ప్రమాదాలవల్ల 2,50,000 మంది చనిపోతున్నారట. 20 లక్షల మంది గాయపడుతున్నారని టాస్ వార్తా సంస్థ పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రచురించే "ప్రపంచ ఆరోగ్యం" పత్రికను ఉటంకిస్తూ టాస్ పై విధంగా తెలియజేసింది.

ఈ ప్రమాదాలలో చనిపోయే వారిలో 15 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు వుండేవారు 30 శాతానికి పైగా వుంటారనికూడ ఆ పత్రిక తెలిపింది. ఎక్కువగా అమెరికా, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇటలీ, ఇంగ్లండ్‌లలో రోడ్ ప్రమాదాలలో చనిపోతున్నారు.

ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించడం, ఎక్కువ వేగంగా వాహనాలు నడపడమే.

దేవాలయాలు, మతసంస్థల పునరుద్ధరణకు రెండు కోట్లు

ఈ సంవత్సరంలో కేటాయించినట్టు రాష్ట్ర ఎండోమెంట్స్ కమిషనర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 19—రాష్ట్రంలోని దేవాలయాలు, మత సంస్థల పునరుద్ధరణకు ఈ సంవత్సరం 2 12 కోట్ల రూపాయలు కేటాయించారు.

దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ కె. పురుషోత్తం నాయుడు నేడు ఒక ఇంటర్వ్యూలో ఈ విషయం తెలియజేశారు.

రాష్ట్రంలో 28,354 మత సంస్థలు, 2435 ధర్మాదాయ సంస్థలు, 2435 మఠాలు వున్నాయని ఆయన తెలియజేశారు. మత సంస్థల పునరుద్ధరణ దేవాదాయ శాఖ ముఖ్యమైన కార్యక్రమమని ఆయన అన్నారు.

ఈ 2 12 కోట్లు గాక, 298 సంస్థల పునరుద్ధరణకు ఉమ్మడి నిధుల నుంచి 6 67 లక్షల రూపాయలు మంజూరు చేయటం జరిగిందన్నారు. వివిధ దేవాలయాలు, సత్రాల ఆదాయాన్ని మళ్ళించటం ద్వారా 186 సంస్థలకు కమిషనర్ 16 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టుకూడా ఆయన తెలియజేశారు.

కేటాయించిన నిధులనుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి 1 55 కోట్లు, శ్రీశైలంకు 7.67 లక్షలు, సింహాచలానికి 6 లక్షలు, అన్నవరంకు 5.40 లక్షలు భద్రాచలంకు 7.24 లక్షలు, వేములవాడకు 14.55 లక్షలు, యాదగిరిగుట్టకు 7.50 లక్షలు, ద్వారకా తిరుమలకు ఒక లక్ష, శ్రీకాళహస్తికి ఒక లక్ష, మహానందికి 1.25 లక్షలు, పెదకాకానికి 8 వేలు, పొన్నూరుకు 1.75 లక్షలు లభిస్తాయి.

పునరుద్ధరణ కార్యక్రమాలలో ముఖ్యమైన అంశాలు, భవనాలు, రోడ్లు, వంతెనల నిర్మాణం, మంచినీటి సౌకర్యాలు పశుశాలలు, యాగశాల పరిశోధన కేంద్రం, హిందూధర్మ ప్రతిష్ఠానం ఏర్పాటు, సత్రములు, వివిధ దేవాలయాల పునరుద్ధరణ అని కమిషనర్ తెలియజేశారు.

హిందూధర్మ ప్రతిష్ఠానం శాలిబండాలాహి భవన్‌లో కొంతకాలం క్రితం ప్రారంభించారు. అటువంటి శాఖలను విజయవాడ, గుంటూరులలో సహా వివిధ ప్రాంతాలలో ప్రారంభిస్తారు. రాష్ట్రంలోని ప్రతి దేవాలయం లోను హిందూ ధర్మ ప్రతిష్ఠానం ప్రారంభించాలన్న ప్రతిపాదన వుంది. అందువల్ల యువతరం హిందూధర్మం, వేదాంతగురించి మౌలికసూత్రాలు అర్థం చేసుకోవడానికి వీలుకలగగలుతుంది. శాఖ పనిచేసే దేవాలయాలలో ప్రతి శని, ఆదివారాలలో భజనలు, ప్రతిరోజుసాయంత్రం అరుసుంచిఎనిమిది గంటలవరకు గ్రామాలలోగాని, పట్టణాలలోగాని హరికథలు, పురాణ కాలక్షేపం, బుర్రకథలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు.

"కుమార అధ్యాపక" కొంతకాలం క్రితం ప్రారంభించిన మరొక ముఖ్యమైన ఎత్తుకమని కమిషనర్ తెలియజేశారు.

దేవాదాయశాఖ పరిపాలనక్రింద పలు సంస్కృత పాఠశాలలు కళాశాలలు వున్నాయని కమిషనర్ చెప్పారు. హైదరాబాద్‌లో సంస్కృతంలో పరిశోధన కేంద్రం ఒకటి నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ కేంద్రం ఏర్పాటుకు దిల్‌సుఖ్‌నగర్‌వద్ద భవన నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం 20 లక్షల రూపాయలు మంజూరుచేసింది. ఇందుకు ఎనిమిది ఎకరాల స్థలం సేకరించారు. కుల, మతాలతో సంబంధం లేకుండా, అన్ని వయస్సులవారికి సంస్కృతంలో దాదాపు 4000 మంది స్త్రీ, పురుషులకు ఇంతవరకు ఈ కేంద్రంలో బోధించడం జరిగిందని కమిషనర్ తెలియజేశారు. బి ఎ., ఎం. ఎ. కోర్సులకు సమానమైన కోర్సులను సంస్కృతంలో "శాస్త్ర", "ఆచార్య" వరకు వుంటుందని ఆయన అన్నారు.

బియ్యం ఎగుమతి పర్మిట్లు ఇస్తే గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు

మంత్రికి కృష్ణాజిల్లా రైస్ మిల్లర్ల వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, అక్టోబరు 19—రాష్ట్ర రహదారులు శాఖ మంత్రి శ్రీ దనమోలు వెంకట్రావు, వ్యవసాయ మంత్రి శ్రీ కె. చొక్కారావు నేటి మధ్యాహ్నం 12 గంటలకు ఇక్కడి జిల్లా పరిషత్తు గెస్ట్‌హౌస్‌కు రాగానే పరిషత్తు చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, శ్రీ ఘంటా కృష్ణమూర్తి, బంటుమిల్లి, కైకలూరు సమితి అధ్యక్షులు, మిల్లర్లు ఇతర అధికారులు, అనధికార ప్రముఖులు స్వాగతం చెప్పారు.

మంత్రులకు స్వాగతం చెప్పినవారిలో సీడ్స్ కార్పొరేషన్‌కు విత్తనాలు సరఫరా చేసే సంఘం గుడివాడశాఖ అధ్యక్షుడు శ్రీ వర్షతనేని చంద్రశేఖరరావు కూడా వున్నారు.

రైస్ మిల్లర్లు శ్రీ కె. కృష్ణమూర్తి, శ్రీ గున్నయ్యశెట్టి, శ్రీ అడుసుమిల్లి సుబ్బారావు, శ్రీ నీలారెడ్డి, శ్రీ పిన్నమనేని రాజారావు, అట్లూరి గోపాలరావు, కోడూరి రంగారావు తదితరులు జిల్లాలో 2,50,000 టన్నుల ధాన్యం కొన్నామని, అందులో 1,75,000 టన్నులు ఎఫ్. సి. ఐ. కి ఇచ్చామని, 50 వేల టన్నులు రాష్ట్రంలో అమ్మామని, అందులో కృష్ణాజిలాలో 10 వేల టన్నులు అమ్మామని మంత్రులకు చెప్పారు.

ఇప్పుడు కృష్ణాజిల్లాలోని 84 మిల్లులలో 59 వేల టన్నుల ధాన్యం వుందని, అనికాక మిల్లర్ల వద్ద సుమారు 21 వేల టన్నుల నూకలు వున్నాయని, అందులో మహారాష్ట్ర, మద్రాసులకు మూడు వేల టన్నులు ఎగుమతి అయ్యాయని వారు చెప్పారు.

ఎస్తుతం వున్న ధాన్యం, నూకలు, బియ్యానికి ఇతర రాష్ట్రాలకు పర్మిట్లు ఇస్తే రైతులవద్ద నుంచి ధాన్యం గిట్టుబాటు ధరకు కొనడానికి అవకాశం వుంటుందని, ఇపుడు 75 కిలోల బస్తా ముతకధాన్యం 75 రూపాయలకు కొంటున్నామని, ముస్సోరి 90 రూపాయలకు కొంటున్నామని వారు మంత్రికి తెలియజేశారు.

ఈ ఏడాది 84 మిల్లులు ఒక్కొక్క మిల్లుకు 52 వ్యాగన్ల చొప్పున ఎఫ్.సి.ఐ.కి ఇవ్వడంవల్ల తాము తీవ్రంగా నష్టపోయామని, మిల్లులు నడపడం కష్టమని వారు అన్నారు.

దానిపై శ్రీ చొక్కారావు, మంత్రి, మిల్లర్లు ప్రక్రమమైన లెక్కలుచూపే పద్ధతిలో వినియోగదారుడు, మిల్లర్లకుకూడా వీలైన విధానాన్ని చేపట్టగలమన్నారు. మిల్లర్లు దిగుమతి విధానం కొనసాగిస్తే, కఠినచర్యలు తీసుకోగలమన్నారు.

ధాన్యం కొనుగోలుకు ఎంత డబ్బు కావాలన్నా ఇవ్వగలమని ఆయన మిల్లర్లకు హామీ ఇచ్చారు.

మూసివేసిన మిల్లులు తిరిగి నడపాలని, అందుకు ఆర్థికంగా తోడ్పడగలమని, రైతుకు గిట్టుబాటుధర చెల్లించాలని అన్నారు.

ఈ ఏడాది కొన్నిచోట్ల పంట ధాన్యం రైతుల వద్ద నిల్వలు వున్నాయి. ముందు రాష్ట్రంలో సరఫరాల పరిస్థితి మెరుగుగా వున్నప్పుడే, తర్వాత ఇతర రాష్ట్రాలకు పప్పులకు ఒప్పుకోగలమన్నారు.

గుడివాడ పంచాయతీ సమితి గ్రామాలలో పరిస్థితిపై దోమకాటు విపరీతంగా వుందని, అందువల్ల రైతులకు తీవ్రనష్టం కలిగేటట్టు వుంటుని, రైతులు ఆందోళన పడుతున్నారు.

క్రిమి సంహారక మందులు సబ్సిడీ పథకం క్రింద ఇప్పించాలని రైతులు కోరగా, అది ఇపుడు సాధ్యం కాదని, మార్కెట్‌లో సరైన రేటుకు అవి లభించే విధంగా చూడగలమని మంత్రి శ్రీ చొక్కారావు హామీఇచ్చారు.

సర్వశ్రీ దనమోలు వెంకట్రావు, కె. చొక్కారావు, పిన్నమనేని కోటేశ్వరరావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యంలు పట్టణంలోని రైస్ మిల్లులకు వెళ్ళి అక్కడి ధాన్యం, బియ్యం, నూకల నిల్వలను పరిశీలించారు.

ఆరు కొత్త స్టాంపుల విడుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 19— భారతీయ నృత్యాలను ఎరివయం చేస్తూ తపాలా శాఖ ముద్రించిన ఆరు స్టాంపులను కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య ఈ నెల 20వ తేదీ సాయంకాలం అరున్నరకు సారస్వత పరిషత్ హాల్‌లో విడుదల చేస్తారు.

ఫిలిమ్ సొసైటీలకు, క్లబ్‌లకు వినోదం పన్ను రాయితీలు

—రాష్ట్ర ఆర్థిక మంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 19—హైదరాబాద్, విజయవాడలతో సహా రాష్ట్రంలోని వివిధ పట్టణాలలోని ఫిలిమ్ సొసైటీలకు, ఫిలిమ్ క్లబ్‌లకు వినోదం పన్ను విషయంలో కొన్ని రాయితీలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసే అవకాశం కలదు

ఇట్టి రాయితీలు ఇతర రాష్ట్రాలలో ఇచ్చారు.

ఫిలిమ్ ప్రదర్శనాలు మెరుగుపడాలని, మంచి సినిమాలను చూచే అలవాటుని సినిమాలకు వెళ్ళేవారికి ఫిలిమ్ సొసైటీలు, ఫిలిమ్ క్లబ్‌లు అలవరచాలని, మంచి ఫిలిమ్‌లను ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం అభిలషిస్తున్నది "ఆంధ్రజ్యోతి" ప్రతినిధి ఇటీవల జరిపిన ఇంటర్వ్యూలో చేసిన ఒక సూచనకు సమాధానంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఈ సంగతి చెప్పారు. విజయవాడ నుంచి శ్రీ కాట్రగడ్డ నరసయ్య కొంతకాలంక్రితం ఫిలిమ్ సొసైటీలకు ఫిలిమ్ క్లబ్బులకు వినోదం పన్ను రాయితీలను మంజూరుచేయడం అవసరమని తనకు విజ్ఞప్తిచేశారని ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి చెప్పారు.

ఇట్టి మినహాయింపు సౌకర్యం కావాలని కోరుతూ మరికొన్ని ఫిలిమ్ సొసైటీలు, ఫిలిమ్ క్లబ్బుల నుంచి విజ్ఞప్తులు వస్తయ్యా అని అడుగగా, అట్టి విజ్ఞప్తులు వస్తే సంతోషిస్తానని, వారు చెప్పేవి వివరంగా, సాకల్యంగా విస్తరదువాత అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆర్థికశాఖమంత్రి అన్నారు.

మద్య నిషేధం వల్ల కలిగే ఎక్సైజ్ నష్టం గురించి రాష్ట్రాల సంశయం

న్యూఢిల్లీ, అక్టోబరు 19 — మద్య నిషేధానికై కేంద్రం ప్రకటించిన 12 సూత్రాల కార్యక్రమాలు అమలు జరపడంవల్ల పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నెల రెండవ తేదీన గాంధి జయంతి సందర్భంగా ప్రకటించాయి.

మద్యపాన వ్యసనాన్ని ఉమ్మూలించడానికి పిముఖం కాకపోయినా సంపూర్ణ మద్య నిషేధం అమలు జరపడం వలె కలిగే రెవిన్యూ నష్టంగురించి రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళన చెందుతున్నాయి.

"సంపూర్ణ మద్యనిషేధం అమలుపట్ల విముఖతను వ్యక్తంచేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిగువ వాపనలను పేర్కొంటున్నాయని పి.టి.ఐ. వార్తాసంస్థతెలుపుతున్నది. అన్నిరాష్ట్రాలకు కలసి మొత్తం350 కోట్ల రూపాయలమేరకు ఎక్సైజ్ రాబడి దెబ్బతింటుంది. గిరిజన ప్రాంతాలలో మద్యపానం ప్రజల జీవనవిధానంలో ఒక భాగం. మద్య వ్యాపారంలోని వారు విడిద్యోగానికి గురికావుతారు. నాటుసారాయిరీ సమస్య ఉత్పన్నమౌతుంది.

గుజరాత్‌లో మద్యనిషేధం కొనసాగుతూనే వున్నది, రద్దుచేసిన మద్యనిషేధాన్ని మూడేళ్ళ తర్వాత తమిళనాడు ప్రభుత్వం తిరిగి ప్రవేశపెట్టింది.

ఆంధ్రప్రదేశ్‌లో మద్యనిషేధంఅమలు జరపడంవల్ల 100 కోట్ల రూపాయల మేరకు ఎక్సైజ్ రెవిన్యూ దెబ్బతింటుంది. అంతేకాక కల్లుగీయడం, అమ్ముకోవడం జీవనోపాధిగాగల, బలహీన వర్గాలకు చెందిన 10 లక్షల మందికి పునరావాస కల్పనఅనేది బృహత్తర సమస్య అని రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ఏ.టి ఐ. విలేకరికి వివరించారు.

రాష్ట్రంలో లక్షన్నర మంది కల్లుగీత పనివారు వున్నారు. మరో లక్షమంది కలు విక్రయం చేసేవారు ఉన్నారని ఆయన వివరించారు.

రాష్ట్రంలో పెద్దనగరమైన హైదరాబాద్‌లో 75 బార్లు ఉన్నాయి. కోస్తా మండలంలోని విశాఖపట్టణం, గుంటూరు విజయవాడ, నెల్లూరులలోమద్యవిక్రయం పెద్దఎత్తున సాగుతున్నది. ఆదిగాక తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలోని జిల్లా కేంద్రాలలో కూడా ఈ వ్యాపారం సాగుతున్నది

1969 లో మద్యనిషేధాన్ని రద్దుచేయడానికి పూర్వం బాలా విస్తృతంగా వున్న నాటుసారా ఉత్పత్తి ఇప్పుడు దాదాపుగా అంతరించింది అని ఆయన వివరించారు. "మేము మద్యనిషేధాన్ని కాంక్షిస్తున్నాం. వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని దశలవారీగా క్రమేణా దానిని అమలు జరపాలని నా వ్యక్తిగతాభిప్రాయం." అని ఆయన అన్నారు.

గోదావరి జలాలపై ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం వాయిదా

భోపాల్, అక్టోబరు 19— కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ గోదావరి నదీజలాల సమస్యపై ఢిల్లీలో అక్టోబరు 23 వ తేదీన ఏర్పాటుచేసిన అయిదు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం వాయిదావడింది. తమ రాష్ట్రాలలో తాము అంతకుముందే నిర్ణయించుకొన్న కొన్ని కార్యక్రమాలలో నిమగ్నులమై వున్నామనే కారణంపై ఇద్దరు ముఖ్యమంత్రులు ఢిల్లీ సమావేశాన్ని వాయిదావేయాలని కోరారు.

ఈ సమావేశంలో పాల్గొనవలసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎ. సి. నేతి విన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అక్టోబరు 22, 23 తేదీలలోరాష్ట్రపతి భోపాల్ సందర్శిస్తున్నందున తాను దానికి సంబంధించిన కార్యక్రమాలలో పాల్గొనవలసివుందని చెప్పారు.

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ కూడా ముందుగా నిర్ణయించిన మరొక కార్యక్రమంలో పాల్గొనవలసి వున్నదని తెలియజేశారు.

22వ తేదీన రాష్ట్రపతి భోపాల్ రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 19— రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమద్ ఈ నెల 22 భోపాల్‌కు వెడతారు. 'హితవాద' పత్రికా సంస్థ భవనానికు ఆయన శంకుస్థాపన జరుపుతారు.

బీదర్ జిల్లాలో పిడుగుపడి నలుగురి మృతి

గుల్బర్గా, అక్టోబర్ 19— బీదర్‌జిల్లా కంజి, దుమ్నూర్ గ్రామాలలో ఇటీవల పిడుగుపాటువల్ల నలుగురు మృతి చెందారు. మరో నలుగురు గాయపడ్డారు.

సంఘశ్రేయస్సుకు ఐచ్ఛికంగా సంపద వినియోగం: జగ్‌జీవన్ విజ్ఞప్తి

జైపూర్, అక్టోబర్ 19— సమాజం, ముఖ్యంగా నిర్బలవర్గాల శ్రేయస్సుకోసం తమ సంపదను స్వచ్ఛందంగా వినియోగించాలని నేడు కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ధనికులకు విజ్ఞప్తి చేశారు. వారు ఆ విధంగా ప్రవర్తించలేకపోతే సంపదను ప్రజల శ్రేయస్సుకు ఉపయోగించడం సమాజం బాధ్యత కాగలదని ఆయన హెచ్చరించారు.

ఇక్కడ 20వ అఖిల భారత అనువ్రత్ మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ. ఇట్టి కృషి ఐచ్ఛికంగా జరిగితే అది శుభదాయకం కాగలదని, భయంవల్ల జరిగిన ఏ ఎన్నైనా కలకాలం మనగలదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్బోధించారు.

జీవితంలో ఆచరణ నాధ్యంకాని ఏ తత్వశాస్త్రమైనా వాస్తవం కాజాలదని. ఇండియాలో గుణవంతులు, ఋజువర్తనులు సాంఘిక సేవా వ్రతులు మహనీయులుగా ప్రఖ్యాతిపొందేవారని, కాని ఇప్పుడు ఆ స్థితులు గౌరవాన్ని పొందుతున్నారని. అక్రమమార్గాలద్వారా ధనాన్ని ఆర్జించిన వారు సంఘంలో ఎన్నటికీ, గౌరవ మర్యాదలు పొందలేరన్న విషయాన్ని గ్రహించాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరించారు.

ఏడు కోట్ల టన్నుల మేరకు ఖరీఫ్ ఆహారధాన్యాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 19— బీహార్, ఒరిస్సా, తూర్పు ఉత్తరప్రదేశ్‌లలో, ఎంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో వరదలు వచ్చి నష్టాలు సంభవించినప్పటికి, ఈ సంవత్సరం ఖరీఫ్ ఆహారధాన్యాల ఉత్పత్తి ఏడుకోట్లటన్నులనుమించి పోగలదని భావిస్తున్నట్టు తెలియజేశారు.

ఆలిండియా రేడియా "యువవాణి" కార్యక్రమంలో అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో వర్షాలు కురిసిన పరిస్థితి రాబీ పైర్లు కూడా చాలా బాగా వున్నవని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

మొత్తం మీద 1975-76 వ్యవసాయ సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి అత్యంత ఆశాజనంగా వున్నట్టు కేంద్ర మంత్రి తెలియజేశారు.

పైర్ల పరిస్థితి బాగా వున్న కారణంగా మార్కెట్‌కు ఆహారధాన్యాల సరఫరా పరిస్థితి మెరుగుపడిందని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఆహారధాన్యాలలో లోటు అయిదు శాతం మాత్రమే వుండగలదని అందనా వేస్తున్నట్టు ఆయన తెలిపారు.

వాతావరణం

మద్రాసు, అక్టోబరు 19— రానున్న 48 గంటల వరకు వాతావరణ సూచన : తెలంగాణా. కోస్తా ఆంధ్రప్రదేశ్‌లలో విస్తృతంగా, రాయలసీమలో చెదురుమదురుగా వర్షం పడవచ్చు.

అందాలరాణిగా విజయవాడ యువతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 19— వందలాది ప్రేక్షకుల సమక్షంలో తమ అందచందాలను ప్రదర్శించిన 23 మంది యువతులలో అందాల రాణిగా ఎన్నికయిన కుమారి ఛాయకు ప్రముఖ తెలుగు చిత్ర నాయిక కుమారి వాణిశ్రీ కిరీటం అలంకరించి సత్కరించారు. ద్వితీయ స్థానాన్ని మాలతీరావు, తృతీయ స్థానాన్ని కుమారి సంధ్యారాణి పొందారు. వీరు ముగ్గురికి, పోటీలో పాల్గొన్న మిగతా 20 మందికి కూడా కుమారి వాణిశ్రీ బహుమతులు అందజేశారు.

అందాలరాణిగా ఎన్నికైన కుమారి ఛాయ సెంట్లా కాలేజి విద్యార్థిని. సౌండ్ ఇంజనీరు శ్రీ సి.ఎల్.నాయుడు కుమార్తె ఎత్తు అయిదు అడుగుల అయిదు అంగుళాలు.

ద్వితీయ బహుమతి పొందిన మాలతీరావు గ్యాడ్యుయేట్. సంధ్యారాణి మద్రాస్ కళాక్షేత్రలో నృత్యం అభ్యసిస్తున్నది. అడ్వకేట్ శ్రీ కె.వి.ఎస్.ఎన్. ప్రసాద్ కుమార్తె.

అందాల రాణికి మెడిమిక్స్ కంపెనీ వారు ప్రత్యేకంగా ఒక ఉంగరాన్ని బహూకరించారు.

అందంగా అలంకరించిన వేదికపై రంగురంగుల దీరెలు ధరించి తమ అందాన్ని ప్రదర్శించడం ప్రేక్షకులకు విసుగుత్పంగా. కొంతమందికి సిగ్గుగాను వున్నప్పటికీ, దాదాపు మూడు గంటల పాటు జరిగిన కార్యక్రమాన్ని ఆసక్తితో తిలకించారు. అవివాహితులు, స్థానికులు అధికంగా ఈ పోటీలో పాల్గొన్నారు.

క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి కామేశ్వరి శంకర్ స్వాగతం పలకగా, శ్రీమతి రాధా మురళీధర్ యువతులను పరిచయం చేశారు. విజయవాడ పంట పట్టణాలలో అడుగడుగు జరిగే ఇటువంట పోటీఏర్పాటు చేయడంలో గోల్డ్‌స్పాట్ కంపెనీ ప్రధాన పాత్ర వహించింది.

చలనచిత్ర దర్శకుడు శ్రీ కె. విశ్వనాథ్ ప్రధాన న్యాయమూర్తిగా వున్న న్యాయనిర్ణేతలసంఘంలో శ్రీమతి వసంతా పంతానం, శ్రీమతి నిర్మల జి. వి. రావు, శ్రీ వి. వి. నరసింహారావు, శ్రీ హసన్ వున్నారు. శ్రీ విశ్వనాథ్ సంఘం నిర్ణయాలను ప్రకటిస్తూ, ప్రేక్షకుల నిర్ణయానికి విరుద్ధంగా ఎన్నిక వుండవచ్చునని, అయితే అందరు జడ్జిలు ఏకగ్రీవాభిప్రాయంతో ఎన్నిక జరిపారని అన్నారు.

అందాల రాణి పోటీ తర్వాత హైదరాబాదుకు చెందిన నిర్వాణి బ్యూటీవాడ ఫ్యాషన్ పెరేడ్ నిర్వహించారు. అదుగురు యువతులు, ఒక యువకుడు వివిధ డిజైన్‌లలో వున్న దుస్తులను ప్రదర్శించి దాదాపు గంటపాటు ప్రేక్షకులను ముగ్ధులను చేశారు.

ఆ తర్వాత భారత దేశంలోని వివిధ ప్రాంతాలలో "పెండ్లి పిలుపులు" వేదికపైకి వచ్చారు. కేరళనుంచి మణిపూరు వరకు అయా ప్రాంతాల ఆచార వ్యవహారాలను, కట్టుబొట్టులను ప్రదర్శించిన ఈ అంశం భారతదేశపు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రస్ఫుటం చేసింది.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా పెలువరించిన సూపెనీర్‌ను ప్రఖ్యాత సేవత్యగాయని శ్రీమతి పి. సుశీల ఆవిష్కరించారు. సూపెనీర్ లక్కీప్రయిజ్‌ను గెలుచుకున్న శ్రీ ఎస్. వెంకటేశ్వర్లుకు, పెపెనీ లక్కీప్రయిజు గెలుచుకున్న మరొక యువకునికి కుమారి వాణిశ్రీ బహుమతులు అందజేశారు.

భద్రతా మండలికి ఇండియా పోటీ

న్యూయార్క్, అక్టోబర్ 19—భద్రతా మండలిలో ఈ ఏడాది ఆఖరుకు ఖాళీ కానున్న స్థానానికి ఇండియా, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్ దేశాల మధ్య ముక్కోణపు పోటీ

1975 అక్టోబర్ 20 సోమవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర
ఆశ్వయుజ శు॥ పౌర్ణమి: ఉ॥ 10-38
ఆశ్వని: పూర్తి
వర్జ్యం: తె॥ 3-23 నుంచి 5-14 వరకు

* * *

1975 అక్టోబర్ 21 మంగళవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర
ఆశ్వయుజ బ॥ పాడ్యమి: మ॥12-41
ఆశ్వని: ఉ॥ 7-55
వర్జ్యం: సా॥ 6-27నుంచి 8-12వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమాజ్యోతిర్గమయ"

ఆర్యభట విశేషకృషి

ప్రొఫెసరు రావు వివరణ

బెంగుళూరు, అక్టోబరు 19— భారత ఉపగ్రహం ఆర్యభట విన్నటలో అంతరిక్షంలో ఆరు నెలల ప్రయాణం చేసి పట్టయింది. ఇది మరి 18 నెలలపాటు పనిచేస్తుంది. తొలి అంతరాల కన్న ఇది ఎక్కువ.

అండమాన్లులో రాష్ట్రపతి పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబరు 18— రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమద్ వచ్చే నెల అరవ తేదీనుంచి నాలుగు రోజులపాటు అండమాన్ దీవులలో పర్యటిస్తారు.

ప్రతిపక్ష నాయకుల విడుదల సమస్య: కేంద్రమంత్రి వివరణ

ఉజ్జయిని, అక్టోబరు 18— ప్రజాస్వామ్య విరుద్ధమైన మార్గాలను కిపరించడానికి ప్రతిపక్షాలు నిర్ణయం గైకొన్నప్పుడే నిర్బంధించిన ప్రతిపక్ష నాయకుల విడుదల విషయంలో ఏదైనా చేయడానికి వీలౌతుందని హోంశాఖ సహాయమంత్రి శ్రీ ఓం మెహతా చెప్పారు.

ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ శ్రీ మెహతా, పార్లమెంటు ఉభయ సభలలో వున్న మొత్తం 260 మంది ప్రతిపక్ష సభ్యులలో, అత్యయిక పరిస్థితి అనంతరం కేవలం 30 మందినే అరెస్టు చేశారని. అందులో కొందరిని అప్పుడే విడుదల చేయడం కూడా జరిగిందని చెప్పాడు.

డిటెన్యూలకు సంబంధించి మధ్యంతర సమీక్షించడం జరుగుతున్నదని ఆయన చెప్పారు. ప్రతిపక్షాలు సమావేశమై, ప్రజాస్వామ్య విరుద్ధ విధానాలను విపరీతగతులమని నిర్ణయం తీసుకొనడానికి ఆర్డినెన్సులేదని శ్రీమెహతా చెప్పారు.

జనసంఘాన్ని నిషేధించాలన్న యోచన వున్నదా? అని అడుగగా ప్రతిపక్షాలలో దేనినీ నిషేధించాలని ప్రభుత్వం భావించడం లేదని ఆయన జవాబు చెప్పారు.

అత్యయిక పరిస్థితి ప్రకటించిన అనంతరం దేశంలో పరిస్థితి పూర్తిగా ప్రశాంతంగా వున్నదని లాటీ ఉపయోగించవలసిన అవసరం కూడా రాలేదని ఆయన అన్నారు.

పార్లమెంటుకు ఎన్నికలు జరిపేముందు అత్యయిక పరిస్థితిని తొలగించడం జరుగుతుందా అని అడుగగా, 'అలా ఎవరన్నారు?' అని శ్రీ మెహతా ఎదురు ప్రశ్న వేశారు.

విజయవాడలో టెలివిజన్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 18— విజయవాడ పౌరులకు టెలివిజన్ కార్యక్రమాలుచూసే అవకాశాన్ని స్థానిక ఆకాశవాణి కేంద్రంవారు కల్పించారు. దేశంలో మరే ఇతర ఆకాశవాణి కేంద్రంలోను లేని ఈ సౌకర్యానికి నేటి సాయంత్రం ఆకాశవాణి ఆవరణలోని అడిటోరియంలో ఆకాశవాణి రిజిస్ట్రార్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఎస్. మూర్తి ప్రారంభించారు.

ఉపగ్రహం ద్వారా ప్రసారమయ్యే కార్యక్రమాలు ఈ టెలివిజన్ సెట్లలో తిలకించవచ్చు. ఈ ప్రసారాలను ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్‌లలోని వేలాది గ్రామాలలోని ప్రజలు ఇప్పటికే తిలకిస్తున్నారు.

తెలుగు, కన్నడ, ఒరియా, హిందీ భాషలలో రోజూ నాలుగు గంటలపాటు కార్యక్రమాలు ప్రసారమవుతాయి. ఉదయం ఎనిమిదింన్నర నుంచి 11-30 గంటల వరకు ప్రాథమిక పాఠశాలలకు ఉద్దేశించినకార్యక్రమాలు, సాయంత్రం 6-20 నుంచి ఏడు వరకు తెలుగుకార్యక్రమాలు, ఏడునుంచి 8-50 వరకు హిందీ కార్యక్రమాలు ప్రసారమౌతాయి.

టెలివిజన్ సెట్లలో ప్రసారమయ్యే కార్యక్రమాలను సుమారు 25 మంది తిలకించవచ్చు.

ఏలూరులో 11.5 కిలోల బంగారం ఆభరణాల స్వాధీనం

ఏలూరు, అక్టోబర్ 18— పట్టణంలోని రాజకుమార్ అనే వ్యక్తి ఇంటిని కస్టమ్స్ ఉద్యోగులు నేడు సోదాచేసి, 1668 గ్రాముల బంగారాన్ని, 1266 గ్రాముల బంగారం వస్తువులను, 8680 గ్రాముల బంగారం నగలను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ ఐదు లక్షల రూపాయలు వుంటుందని అంచనా.

కుంభవృష్టివల్ల హంద్రీ నదికి వరదలు

—కర్నూలులో పల్లపు ప్రాంతం మునక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబరు 19— కుంభవృష్టిగా కురుస్తున్న వర్షాలవల్ల తుంగభద్ర ఉపనది హంద్రీకి వరదలు వచ్చాయి

కర్నూలు తాలూకా లద్దగిరి గ్రామం సమీపంలోని పైనర్ ఇరిగేషన్ చెరువుకు గండి పడడంతో హంద్రి నదికి ఉధృతంగా వరదలు వచ్చాయి. ఇక్కడికి సుమారు 40 కిలోమీటర్ల దూరానవున్న గాజులదిన్నె ప్రాజెక్టువద్ద హంద్రీకి నిర్మించిన డామ్‌కు విన్న గండిపడింది. వరద నీటిమట్టం పెరగడం ప్రారంభమైనది. దీనివల్ల కర్నూలు పట్టణంలోని పల్లపు ప్రాంతాలలో ఒకటయిన బుధవారపుపేట వరదనీటి తాకిడికి లోనైనది. ఈ ప్రదేశంలోనిసుమారు 50హరిజనుల గుడిసెలు తొడలోతు నీటిలో మునిగివున్నాయి. ఆ పరిసర ప్రాంతాలలోని 40 ఇళ్ళుకూడా జలమయమయ్యాయి. గుడిసెల వాసులను సమీపంలోని స్కూళ్ళకు తరలించారు.

కర్నూలు డి.ఆర్.ఓ. అవిషియేటింగ్ కలెక్టరు శ్రీ సాల్మన్ నేడు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ హంద్రీ నదిలో75 వేల క్యూసెక్కుల నీరు వున్నదని, నదినీరు బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తున్నదని 80 వేల క్యూసెక్కుల నీటిని మాత్రం వదలడానికి వీలు వున్నదని అన్నారు. ముందు జాగ్రత్త దృష్ట్యా నిన్న బ్రిడ్జిపై వివిధ వాహనాల రాకపోకలను నిలిపివేయడం జరిగిందని నేటి వేకువజాము మంచి వరదలు తగ్గుముఖం పడుతున్నాయని ఆయన చెప్పారు.

60 సంవత్సరాల క్రితం హంద్రీపై నిర్మించిన బ్రిడ్జి ఈ వరదలో ఎక్కడ కొట్టుకుపోతుందోనని భయం పట్టిస్తుందని శ్రీ సాల్మన్ అన్నాడు. ఈ భయంతో హంద్రీ నది వరదనీరు ఇళ్ళలో ప్రవేశించకుండా నిరోధించడానికై తీసుకున్న ఏర్పాట్లగురించి ఆయన వివరించారు.

స్థానిక వితరణ శిబిరాలతోసహా బుధవారపేట యువజన సంఘ సభ్యులు సుమారు రెండు వేల మంది వరద బాధితులకు విన్న, ఈరోజు ఉచిత భోజన సౌకర్యాలు కల్పించారన్నారు.

నది ప్రవహించే కొన్ని ప్రదేశాలలో కాపలాకు కొంత మందిని వుంచడం జరిగిందని వరదల పరిస్థితిని ఇక్కడి ఉద్యోగుల్ అండ్ హోటల్‌లో ఒక కంట్రోల్ రూమ్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేశామని అన్నారు.

జిల్లా కలెక్టరు పి. ఎ. శ్రీ దిన్నగిరి ఆర్. డి. ఓ. శ్రీ కరుకరరావు, తహసీల్దారు శ్రీ నాగస్వామిరావు, మల్లారెడ్డి రాత్రి అంతా హంద్రీనది వరద ప్రాంతాలలో తిరుగుతునే వున్నారు. పోలీసు సూపరింటెండెంటు శ్రీ శ్రీనివాసరావువరదమునుపటి లోనైన పల్లపు ప్రాంతాలను సందర్శించారు.

చింతకొమ్మ దిన్నె గ్రామ వాగుకు వరదలు

అళగడ్డ తాలూకా చింతకొమ్మ దిన్నె గ్రామం వాగుకు వరదలు వచ్చాయి. ఈ వరదలవల్ల కర్నూలు - కడప జాతీయ రహదారిపై 12 అడుగుల మీద ప్రవహిస్తున్నట్టు కర్నూలు డి ఆర్.ఓ. శ్రీ సాల్మన్ తెలిపారు. ఈ రహదారిపై వివిధ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అళగడ్డ తహసీల్దారు శ్రీ త్యాగరాజు వరదలవల్ల మార్గం మధ్యలో నిలిచిపోయిన సుమారు 92 మంది బస్ ప్రయాణీకులకు అన్నం పొట్లాలు, కాఫీ మొదలైన వాటిని నష్టపరిహారం చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

దౌర్జన్యానికి తావుపడిన డాక్టర్ అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 19— కొత్తగూడెం ప్రాంతానికి చెందిన శ్రీ శరత్ బాబు అనే టూస్యామికి ఇక్కడి మోహదీపట్నంలోగల ఇంటిలో డాక్టర్ ఆనంద్ అనే వ్యక్తి ఆ ఇంటిలో నౌకరుకు పట్టమందు ఇచ్చి స్వాధీనపరుచుకుంటాడు.

తదుపరి శ్రీ శరత్‌బాబుపై అతడు చేయిచేసుకున్నాడు. ఆయన తన వంట మనిషి రమణ కోసం కేకలు పెట్టాడు. అంతలో ఆయనకు స్పృహ తప్పింది. డాక్టర్ ఆనంద్ వంట మనిషి రమణను బెదిరించి. ఇంట్లోని ధనం తీసుకొని బస్ డిపోకు తీసుకుపోయాడు. బస్సులు లేకపోవడంతో తన ఇంటికి తీసుకుపోయాడు.

డాక్టర్ ఆనంద్ మేడపెట్టు ఎక్కుతుండగా రమణ తప్పించుకుపోయి పోలీసులకు సమాచారం చేరవేశాడు.

అసిస్టెంట్ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ శేషారెడ్డి డాక్టర్ ఆనంద్‌ను అరెస్టు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

శ్రీ శరత్‌బాబు కోలుకొంటున్నారు.

డాక్టర్ ఆనంద్ ప్రకాశంజిల్లా చీరాలకు చెందినట్టు తెలుస్తున్నది.

స్వచ్ఛందంగా ఆదాయం వెల్లడించే పథకం

బొంబాయిలో సత్ఫలితాలు ఇచ్చే అవకాశం

బొంబాయి, అక్టోబరు 19— ఇటీవల ప్రకటించిన ఆదాయం, సంపద స్వచ్ఛందంగా వెల్లడించే పథకం వల్ల బొంబాయిలో మంచి పలితాలు కలుగేటట్టు వున్నాయని ఆదాయం పన్ను శాఖ కమిషనర్ శ్రీ ఓ.వి. కురువిల్లా మొన్న తెలియజేశాడు.

పాఠాల కోసం పెక్కు మంది అడుగుతున్నారని. ఆ పాఠాలు నేటి సాయంత్రంనుంచి పంచిపెట్టడానికి సిద్ధంగావుంటాయని ఆయన చెప్పాడు.

వారసత్వంగా వచ్చిన వగలదూపంలో సంపద వున్న ఏ వ్యక్తి అయినా, ఇంత వరకు సంపద పన్ను రిటర్నన్‌లో వెల్లడించకపోతే, ఇప్పుడు కొత్త పథకం క్రింద డిక్లరేషన్ దాఖలు చేయవచ్చునని శ్రీ కురువిల్లా వివరించాడు. అటువంటి కేసులలో ఆదాయం పన్ను చెల్లింపనవసరం లేదు. అయితే, ఆ సగటు వారసత్వంగా వచ్చినదని. గుప్త ధనంలో కొన్నిని కొదాని ఆదాయం పన్ను అధికారులకు నమ్మకం కలిగించవలసివుంటుంది.

నవంబర్ 1నుంచి19వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 18— నవంబర్ ఒకటవ తేదీనుంచి 19 వ తేదీవరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం తలపెట్టింది.

నవంబరు 1న రాష్ట్ర అవతరణదినం, సందాయతీరాజ్ వ్యవస్థ స్వర్ణోత్సవం జరుగుతాయి నవంబరు 14 న పండిత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి ఉత్సవం జరుగుతుంది. నవంబర్ 19 న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జన్మదినాన్ని, 20 సూత్రాల ఆర్థిక ఎత్తికాల ఆవరణ దినాన్ని జరిపి ఎత్తున జరుపుతారు

జంట నగరాలలో ఈ ఉత్సవాలు కార్మిక శాఖ మంత్రి శ్రీ టి అంజయ్య నేతృత్వాన కొనసాగుతాయి

ఈ ఉత్సవాల సందర్భంగా— ఇంట్లు లేనివారికి పట్టాల ప్రదానం జరుగుతుంది.

బలహీనవర్గాలకు చెందిన వారికి స్వయం ఉపాధి పథకం క్రింద అప్పులను మంజూరుచేస్తారు.

ఆర్థిక ప్రాధాన్యతకల పిల్ల పనిముట్ల ఎత్తికాలకు, గ్రామీణ విద్యుదీకరణ ఎత్తికాలకు ప్రారంభోత్సవం చేస్తారు

యువతీ యువకులు, రైతు వాళ్లకు ఉపయోగపడేటట్టు అనేక సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేస్తారు

తెలుగు భాషా సంస్కృతిని తెలిపే రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను, దాక్షిణ మెంటరీ ప్రదర్శన మొదలగు కార్యక్రమాలు కూడా ఈ ఉత్సవాలలో వుంటాయి

నాటో బలాలు శిక్షణ విన్యాసాలలో అయిదుగురి మృతి

వర్జీనియా, అక్టోబరు 19—నాటో బలాల శిక్షణ విన్యాసాల సందర్భంగా మొన్న జరిగిన వేర్వేరు దుర్ఘటనలలో కెనడాకు చెందిన ఇద్దరు జెట్ విమాన పైలెట్లు, అమెరికాకు చెందిన ముగ్గురు టాంక్ సిబ్బంది మరణించారు.

బంగాళాఖాతం ప్రాంతంలో పెట్రోల్ అన్వేషణ కార్యక్రమాన్ని బంగ్లాదేశ్ ప్రారంభించినట్టు ఢాకా వార్త.

విజయవాడలో హోటల్ ధరల తగ్గింపు

యజమానుల హామీ

విజయవాడ, అక్టోబరు 18— విజయవాడలోని హోటల్ యజమానులు వివిధ వర్గాలకు ధరలు తగ్గించడానికి ప్రయత్నించగలమని అధికారులకు నేడు హామీ యిచ్చారు.

హోటల్ యజమానుల సమావేశాన్ని సబ్ కలెక్టరు శ్రీ ఎ.వి.ఎస్.రెడ్డి నేడు ఏర్పాటు చేశారు. పలహారాల ధరల తగ్గింపుకు వీలుగా కంట్రోలు ధరలకు పప్పులు, బియ్యం, మిరప్పిండి వస్తువులు సరఫరాచేయడానికి తాము సర్వదా సిద్ధంగా వున్నామని ఆయన వారికి హామీ ఇచ్చారు.

తగ్గించిన ధరలను తెలియజేయడానికి తమకు ఒక వారం రోజులు గడువు ఇవ్వవలసిందిగా హోటల్ యజమానులు సబ్ కలెక్టరును అర్థించారు.

కోర్సికాలో గతరాత్రి మూడుబాంబులు పేలినట్టు బ్రిటన్‌వారు. ప్రాంతీయ వాదులపై ఫ్రాన్స్ పోలీసులు దాడులు జరుపుతుండగా జరిగిన తాజా పెద్దరిస్టు దుర్యోధనలు.

ఇజ్రాయెల్‌కు ఆయుధాలు

—సాదత్ హెచ్చరిక

కయిరో, అక్టోబరు 19—ఇజ్రాయెల్‌కు అమెరికా ఆయుధ సరఫరా తిరిగి కొనసాగిస్తే ఈజిప్టు తీవ్రంగా ప్రతిఘటించగలదని, దానివల్ల పశ్చిమాసియాలో తీవ్ర పరిణామాలు ఏర్పడగలవని ఈ జిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ నిన్న హెచ్చరించాడు.

శాంతి సామరస్యం నెలకొల్పేందుకు మధ్యవర్తి పాత్ర నిర్వహిస్తున్న అమెరికా, ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరా చేయడం ఉచితం కాదని సాదత్ ఈజిప్టు ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ అన్నాడు.

పోర్టోలో జర్నల్ నిమిత్తం ఆయన వారం రోజులలో అమెరికా వెళ్ళనుండగా ఈ హెచ్చరిక వెలువడింది.

1976ను పాలస్తీనా ప్రజల సంవత్సరంగా చేయగలనని ఆయన వాగ్దానం చేశాడు. పాలస్తీనా గెరిల్లా ఉద్యమంలో కొన్ని అరబ్ దేశాలప్రమేయం వున్నదని ఆయన సిరియాను ఉద్దేశిస్తూ ఆరోపించాడు.

లెబనాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం, 1948 ఇజ్రాయెల్ ఏర్పడినప్పటి కన్నా తీవ్రమైన చెడు పరిణామాలను, విపత్తును కలిగించగలదని సాదత్ అభిప్రాయపడ్డాడు.

సిరియాకు సోవియెట్ ఆయుధాల సరఫరా

కువైట్, అక్టోబరు 19— సిరియాకు సోవియెట్ యూనియన్ నుంచి ఆయుధాలు అందనున్నట్టు సిరియా అధ్యక్షుడు హఫీజ్ అహమ్మద్ నిన్న ఇక్కడ తెలిపాడు.

గోలాన్‌హైట్స్‌లో సిరియా—ఇజ్రాయెల్ విరామరేఖీకరణ ఒప్పందంలో అమెరికా మధ్యవర్తిత్వాన్ని తాము తిరస్కరిస్తున్నట్టు ఆయన చెప్పాడు.

సమితి శాంతి దళాలు

న్యూయార్క్, అక్టోబరు 19— సినాయ్‌లో ఐక్యరాజ్యసమితి దళాల గడువును పొడిగించాలని సమితి ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డీమ్ భద్రతా మండలికి విజ్ఞప్తి చేశాడు.

బీరూట్, అక్టోబరు 19—బీరూట్‌లో గతరాత్రి ప్రత్యర్థి వర్గాల మధ్య భీషణ సమరం జరిగింది.

ప్రొక్యూర్‌మెంట్ రేటుకు తగ్గకుండా ధాన్యానికి ధరలు

అయిదు జిల్లాల కలెక్టర్ల సమావేశంలో వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కారావు హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 18 — రైతులు తాము పండించిన ధాన్యానికి చేకరణ ధరకు తగ్గకుండా ధర లభించేవిధంగా ప్రభుత్వం దార్యతవహిస్తున్నదని, ఇందుకు ఏమి త్యాగం త్వరలో చర్యలు గైకొంటున్నదని, ఈ విషయమై రైతులు పరాక చెందవలసిన పనిలేదని వ్యవసాయ మంత్రి శ్రీ జె చొక్కారావు హామీ యిచ్చారు.

రాబోయే ఖరీఫ్ కార్యక్రమాన్ని బస్ కలెక్టరు శ్రీ ఎ.వి.ఎస్.రెడ్డి నేడు ఏర్పాటు చేశారు. పలహారాల ధరల తగ్గింపుకు వీలుగా కంట్రోలు ధరలకు పప్పులు, బియ్యం, మిరప్పిండి వస్తువులు సరఫరాచేయడానికి తాము సర్వదా గైకొనగలమని ఆయన వారికి హామీ ఇచ్చారు.

తగ్గించిన ధరలను తెలియజేయడానికి తమకు ఒక వారం రోజులు గడువు ఇవ్వవలసిందిగా హోటల్ యజమానులు సబ్ కలెక్టరును అర్థించారు.

రైతులకు మద్దతు ధర ఇచ్చే విషయమై తాము కలెక్టర్లతో విడిగా చర్చలు జరుపుతున్నామని, ముఖ్యమంత్రితో కూడా చర్చించి ఈ విషయమై సముచితమైన నిర్ణయాలు గైకొనగలమని శ్రీ చొక్కారావు చెప్పారు. రైతులు పండించిన ధాన్యానికి దీర్ఘకాలిక ప్రాతిపదికపై మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన అన్నారు.

ఇందుకుగాను, సామర్థ్యంకల ప్రాథమిక సహకార సంఘాలు ధాన్యాలు కొనుగోలు చేపడితే ఆర్థిక సహాయంతో సహా అన్ని వసతులు సమకూర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఆయన చెప్పాడు.

ఇప్పటి పరిస్థితికి సంబంధించి, అవసరమైతే ఆహార సంస్థచేత మరికొన్ని కొనుగోలు కేంద్రాలు తెరిపించే వీలును కలెక్టర్లకు కలిగిస్తున్నట్టు మంత్రి చెప్పాడు.

వచ్చే రాబీ కాలంలో ఈ అయిదు జిల్లాలలోను దాదాపు ఏడి లక్షల ఎకరాలలో ధాన్యం ఉత్పత్తిచేసే విధంగా ఏర్పాటు జరిగిందని శ్రీ చొక్కారావు చెప్పాడు.

అంతేకాక, ఈ సమావేశంలో ఖరీఫ్ పంట పరిస్థితిని సమర్థించుకోవడం జరిగిందని ఆయన చెప్పాడు అధిక వర్షాలు చీడల వల్ల ఖరీఫ్ పంటకు దెబ్బ తగిలిందని ఉత్పత్తి కొంత తగ్గిపోతుందని ఆయన చెప్పారు. అయితే ఇది పరింత తీవ్ర రూపం దరించకుండా నివారించేందుకు అధికారులు చర్యలు గైకొంటున్నారని మంత్రి చెప్పారు. పంట పరిస్థితి ఇప్పుడే చెప్పడం కష్టమని, వర్షాలవల్ల చీడలదాడి కొంత తగ్గినప్పటికీ, తెరిపి యిచ్చినప్పుడు తిరిగి దోపకాలు తెరుచు పిల్చుకుంటుందని, ఆయన అన్నారు. రైతులు కూడా ఈ విషయంలో అప్రమత్తంగా వుండాలని ఆయన విజ్ఞప్తిచేశారు

సమితి కమిటీకి శాంతి పతకం

న్యూయార్క్, అక్టోబరు 19—దక్షిణ ఆఫ్రికా జాతి వివక్షకు వ్యతిరేకంగా అంతమొందించేందుకై దశాబ్దాల తరబడి చేసిన కృషికి ఎరగుణంగా పోలియో క్యూరీ స్మారక శాంతి స్వర్ణ పతకాన్ని అణ్యరాజ్యసమితి ప్రత్యేక కమిటికి ప్రపంచ శాంతి మండలి అందజేసింది.

ప్రపంచ శాంతి మండలి అవార్డులలో కెల్లా అత్యున్నతమైన ఈ పతకాన్ని ఇది వరలో పొందినవారిలో జవహర్‌లాల్, నెహ్రూ, ఫిడెల్ కాస్ట్రో కూడా వున్నారు.

రష్యావే భూగర్భ అణ్వస్త్ర పరీక్ష

ఇస్లామాబాద్, అక్టోబరు 19— భూగర్భంలో పెద్ద అణ్వస్త్ర పరీక్ష జరపడంవల్ల సంభవించిన ప్రేలుడును సాసిక పరిశోధన సంస్థ నిమోదుచేసింది. ఈ ప్రేలుడు సోవియెట్ యూనియన్ దక్షిణ ప్రాంతంలోని అణ్వస్త్రప్రయోగ ప్రాంతంలో జరిగి వుంటుందని భావిస్తున్నారు.

శ్రీ చిత్తూర్ సుబ్రహ్మణ్యం పిళ్లై అస్తమయం

మద్రాసు, అక్టోబరు 19— ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు శ్రీ చిత్తూర్ సుబ్రహ్మణ్యంపిళ్లై నిన్న ఇక్కడ మరణించారు

ఆయన వయస్సు 78 సంవత్సరాలు 1964 లో శ్రీ పిళ్లైకు సంగీత నాటక అకాడమి అవార్డు లభించింది.

న్యూఢిల్లీలో ఆంధ్రుల దసరా వేడుకలు

న్యూఢిల్లీ, అక్టోబరు 19— దక్షిణ ఢిల్లీ ఆంధ్ర అసోసియేషన్, ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ వారు మౌలంకర్ ఆడిటోరియమ్‌లో వైభవోపేతంగా దసరా ఉత్సవాలు జరుపుకున్నారు.

ఈ ఉత్సవాలకు ప్రధాన అతిథిగా ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి. వి. ఆర్. తాతాచారి పాల్గొనగా, ఆంధ్ర ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ బుర్రా వెంకటప్పయ్య అధ్యక్షత వహించారు.

ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఆర్. రావు తన స్వాగతోపన్యాసంలో ఈ సొసైటీ కార్యకలాపాల గురించి వివరించారు.

ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ స్థానిక తెలుగు సంస్థల సహకారంతో రాజధానిలోని తెలుగు ప్రజల, విద్య, సాంస్కృతికి అభివృద్ధికి కృషిచేస్తున్నదని శ్రీ బుర్రా వెంకటప్పయ్య వివరించారు.

రాజధానిలో తెలుగు సంస్కృతి వికాసానికి నార్త్ ఢిల్లీ ఆంధ్ర అసోసియేషన్, ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీలు చేస్తున్న కృషిని శ్రీ తాతాచారి కొనియాడారు.

నార్త్ ఢిల్లీ ఆంధ్ర అసోసియేషన్ వారు నిర్వహించిన క్రీడలలో విజేతలకు శ్రీమతి తాతాచారి బహుమతి ప్రదానం చేశారు.

మహాకవి గురజాడ రచించిన "కన్యాశుల్కం" నాటకాన్ని ఈ సందర్భంలో ప్రదర్శించారు.

ఈ నాటకానికి శ్రీ గోపాలమూర్తి దర్శకత్వంవహించారు. నాటకంలో కుమారి ఆర్.టి. రమ, శ్రీమతి ఎం. కుసుమ, శ్రీమతి ఎ. రాజమణి, డాక్టర్ శ్రీమతి కె. కరుణ, శ్రీయుతులు జి. కృష్ణారావు, సి ఎల్.ఎన్. శాస్త్రి పాయరంగారావు, ఎన్. ఎ.ఆర్. మూర్తి డాక్టరు కె. రమేష్ బాబు ప్రభృతులు నటించారు.

నార్త్ ఢిల్లీ ఆంధ్ర అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి.వి. దాస్ వందన సమర్పణ చేశారు.

టాక్సీ, ట్రక్కు ఢీకొని అయిదుగురి మృతి

పూనే సమీపాన దుర్ఘటన

పూనే, అక్టోబరు 19— ఇక్కడకు దక్షిణంగా 45 కిలోమీటర్ల దూరంలోగల షిర్వాల్ వద్ద పూనే-బెంగుళూరు రోడ్డుపై మొన్నట్రక్, టాక్సీ ఢీకొనగా అయిదుగురు చనిపోయారు. అందులోముగురు అక్కడికక్కడే చనిపోయారు.

చనిపోయిన అయిదుగురు టాక్సీలో ప్రయాణం చేస్తున్నారని సతారా నుంచి పూనే వెడుతున్నారని పోలీసులు తెలియజేశారు.

రాష్ట్రంలో జిల్లా, ప్రాంతీయ స్థాయిలలో స్థానికులకు ఉద్యోగాల కేటాయింపు

—షట్పూత్ర పథకం మేరకు రాష్ట్రపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ, అక్టోబరు 18— ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలలో, మండలాలలో, కొన్ని నిర్దిష్ట తరగతులకు చెందిన ఉద్యోగాలను స్థానిక అభ్యర్థులకు కేటాయిస్తూ రాష్ట్రపతి నేడు ఒక ఉత్తర్వు జారీ చేశారు.

షట్పూత్ర పథకానికి అనుగుణంగా ఈ ఉత్తర్వును జారీచేయడం జరిగింది.

ఎల్. డి. సి. ఉద్యోగాలు, అంతకు తక్కువ ఉద్యోగాలకు, డైరెక్టు రిక్రూట్‌మెంట్ విషయంలో ప్రతి జిల్లాలో స్థానిక అభ్యర్థులకు ఈ ఉత్తర్వు ప్రకారం ప్రాధాన్యత ఇస్తారు. నాన్ గెజిటెడ్, ఉద్యోగాలకు, గెజిటెడ్ తహసీల్దార్ ఉద్యోగాలకు, జూనియర్ ఇంజనీరు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాలకు రెండు, అంతకంటే ఎక్కువ జిల్లాలు కలిగివున్న ప్రతి మండలంలో స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తారు. ఎల్. డి. సి అంతకంటే తక్కువ ఉద్యోగాలలో 80 శాతం, ఎస్. జి. ఓ. కేటగిరీ ఉద్యోగాలలో 70 శాతం, తహసీల్దార్లు, జూనియర్ ఇంజనీర్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాలలో 60 శాతం స్థానిక అభ్యర్థులకు రిజర్వు చేయడం జరుగుతుంది.

ఇదే స్థానిక అభ్యర్థుల ప్రాతిపదికపై ఎస్. జి. ఓ. ఉద్యోగాలలో ఎక్కువ భాగాన్ని 50 గెజిటెడ్ ఉద్యోగాలను సర్వీసు క్యాడర్లుగా ఏర్పాటు చేయవలసి వుంటుంది. ఉద్యోగులను కేటాయిస్తూ స్థానిక సర్వీసుల కేడర్లను ఏర్పాటు చేసేటప్పుడు వ్యక్తిగత అభిరుచులకు అలాగే సరిసమానంగా కేడర్లు ఏర్పాటు చేయవలసిన అవసరంలాంటి అంశాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

ఈ ఉత్తర్వు జారీచేసిన నేటినుంచి 12 మాసాలలోగా ఈ పని పూర్తి అవుతుంది.

వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డు కులాలు, తెలంగాణ చెందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం విడిగా చేసిన రిజర్వేషన్లకు ఈ ఉత్తర్వు పట్టి ప్రతిబంధకం కాలేదని అధికార ఎత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

సంగ్రహ వార్తలు

భుట్టో, శ్రీలంక ప్రధాని ప్రత్యేకదూత చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 18— శ్రీలంక ప్రధాని శ్రీమతి బండారునాయకె ప్రత్యేక దూత నేటి ఉదయం పాకిస్తాన్ ప్రధాని భుట్టోను కలుసుకొని, తమ ప్రధాని పర్యటన సందేశాన్ని అందజేసినట్టు పాక్ రేడియో ప్రకటించింది.

న్యూయార్క్ నగరపాలక సంస్థకు నిధులు లభ్యం

న్యూయార్క్, అక్టోబర్ 18— ప్రెసిడెంట్ ఫోర్డ్ సహాయాన్ని నిరాకరించడంతో ఆర్థిక చిక్కుల వెదుర్కొంటున్న న్యూయార్క్ నగరపాలక సంస్థకు నిధులు లభించాయి.

తీర్థర్ పెన్షన్ ఫండ్‌నుంచి 15 కోట్ల డాలర్లు ఋణంగా ఇవ్వవలసిందని ఆ నిధి ధర్మకర్తలు ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు అడేశారు.

ఆయుధాల స్వాధీనానికి పోర్చుగల్ అధ్యక్షుని ఆదేశం

లిస్బన్, అక్టోబరు 18— అయిదారు రోజులకలిగివున్న పౌరులు 8 రోజులలోగా వారిని వాయుధ బలాలకు అప్పగించాలని లిస్బన్‌లో పోర్చుగల్ అధ్యక్షుడు విన్న ఇక్కడ ఆదేశించారు.

తమిళనాడులో సిమెంట్ కంట్రోల్ రద్దు

మద్రాసు, అక్టోబరు 18— సిమెంట్ కంపెనీ కంట్రోలును తమిళనాడు ప్రభుత్వం రద్దు చేసింది. సిమెంటు సరఫరా పరిస్థితి మెరుగుపడిన దృష్ట్యా ఈ నిర్ణయం గైకొన్నట్టు ప్రభుత్వ ప్రకటన పేర్కొంటున్నది.

సహారాలోకి "శాంతియాత్ర" ఈ నెల 27న ప్రారంభం

న్యూయార్క్, అక్టోబరు 18—స్పానిష్ సహారా పునర్ఆక్రమణకై 'ఆ ప్రాంతంలోని లక్షలాది మొరాకో ప్రజలు, పిల్లలు "శాంతియాత్ర" ఈ నెల 27న ప్రారంభమౌతుందని మొరాకో విదేశాంగమంత్రి ప్రకటించారు.

కంభం చెరువుకు కృష్ణ నీరు

రైతు మహాసభలో ఆర్థిక మంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేటపాలెంలో సాంస్కృతిక సభ

ఒంగోలు, అక్టోబరు 19— ప్రకాశం జిల్లా వేటపాలెంలో లలితా కళాసమితి ఆధ్వర్యాన చీరాల పురపాలక సంఘం ప్రత్యేకాధికారి శ్రీ వి. బాలకృష్ణారావు అధ్యక్షతన ఇటీవల ప్రవంత తెలుగు సాంస్కృతి కార్యక్రమాల సభ జరిపారు.

సభలో శ్రీ సింగరాజు నాగభూషణరావు కళాసేవల గురించి ఎలుగెత్తు ప్రముఖులు ఉపన్యసించారు.

సినీనటులు శ్రీ అన్నవరపు రామనాథశాస్త్రి తమ అనుభవాలను వివరించారు. సర్వశ్రీ వడ్లమూడి సీతారామారావు, అచ్యుతుని బాలకృష్ణమూర్తి, ఎస్. రేణుకయ్య శ్రీ నాగభూషణరావు కళాసేవలను ప్రశంసిస్తూ మాట్లాడారు.

తొలుత ఆంధ్రపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వల్లూరి గోపాలకృష్ణమూర్తి స్వాగతం పలికారు. శ్రీ కొత్తు చెంచునాథం చివరలో వందన సమర్పణ కావించారు.

వరంగల్లుపేటలో లైబ్రరీ అభివృద్ధికి కృషి

వరంగల్లు, అక్టోబరు 19— స్థానిక పట్టణాడ ఏడ్మ కాలి యువజనసంఘ గ్రంథాలయం ద్వితీయ వార్షిక సమావేశం ఇటీవల జరిగినది. శ్రీయుతులు మాచర్ల జగన్నాథం, గాదిపల్లి రాజేశం, ఎలుగం భద్రయ్య గ్రంథాలయం అభివృద్ధి గురించి సూచనలు చేశారు.

సమావేశానికి శ్రీ గూడూరు మల్లయ్య అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ దూదిం రాజేశం నివేదికను సమర్పించారు. గత సంవత్సరం విరాళాలు ఇచ్చిన దాతలపేర్లను లైబ్రేరియన్ శ్రీ సత్యనారాయణ తెలిపారు. కోశాధికారి శ్రీ వి. వేదారి అదాయ వ్యయాలను వివరించారు.

గ్రంథాలయం అభివృద్ధికి కృషి చేయడానికి సంఘం సంఘాన్ని ఏర్పరచుకొన్నారు.

లోయర్ సీలేరు ప్రాజెక్టుకు ఏడు ట్రాన్స్‌ఫార్మర్లు

—జపాన్‌నుంచి విశాఖరేవుకు రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 19—లోయర్ సీలేరు విద్యుత్ కేంద్రం కోసం జపాన్‌లో నిర్మించిన ఏడు ట్రాన్స్‌ఫార్మర్లు ఇక్కడకు వచ్చాయి. ఒక్కొక్కటి 67 టన్నుల బరువుండే ఈ ట్రాన్స్‌ఫార్మర్ల తయారీకి రెండుకోట్ల రూపాయలు వ్యయంఅయింది. వీటిని ఇక్కడినుంచి సీలేరు రవాణాచేయడానికి నాలుగు లక్షల రూపాయలు ఖర్చవుతుంది.

అంతకుముందు ఇండో — సోవియెట్ ఒప్పందంక్రింద అయిదు కోట్ల రూపాయల విలువైన రెండు జనరేటర్లు, రెండు టర్బైన్‌లు ఇక్కడకు వచ్చాయి. వీటి బరువు 2,500 టన్నులు.

వీటిలో మొదటి యంత్రం ఈ ఏడాది డిసెంబరులోను, రెండవది 1976 మార్చిలోను ప్రారంభం కాగలదని లోయర్ సీలేరు హైడెల్ ప్రాజెక్టు ఇంజనీరు శ్రీ వి.హెచ్. ప్రసాద్‌రావు తెలియజేశారు.

ఒక్కొక్క జనరేటరు 110 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తాయి. ప్రస్తుతం అక్కడ 850 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతున్నది.

ఈ రెండు జనరేటర్ల ప్రారంభం అయిన తర్వాత రాష్ట్రంలో విద్యుదుత్పత్తి 1070 మెగావాట్లు అవుతుంది.

లోయర్ సీలేరు ప్రాజెక్టు పవర్ హౌస్ భవనంలోను, హెడ్ వర్క్సు తూర్పు గోదావరి జిల్లాలోను వున్నాయి.

ఈ ప్రాజెక్టు తొలి అంచనా 70 కోట్ల రూపాయలు కాగా దానిని వంద కోట్ల రూపాయలకు పెరగనున్నట్లు శ్రీ ప్రసాద్‌రావు చెప్పారు. ఈ ప్రాజెక్టులో తొమ్మిది మంది రష్యన్ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

దేవరపల్లిలో పాఠశాల భవనాలు

మంత్రి శ్రీ సూర్యనారాయణ రాజుచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 19— దేవరపల్లిలోని ఉమామహేశ్వరీ ఆలయం ఆవరణలో పాఠశాల భవనాలకు దేవాదాయ శాఖ మంత్రి శ్రీ పాగి సూర్యనారాయణ రాజు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శాసనసభ్యుడు శ్రీ కె. అప్పుడుదొర అధ్యక్షత వహించారు.

దేవాలయాలను పక్షపాతంగా నిర్వహించుకోవాలని శ్రీ సూర్యనారాయణ రాజు విజ్ఞప్తి చేశారు. ఆలయ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు.

రైవాడపద్ద కారద నదిపై రిజర్వాయర్ నిర్మాణం త్వరగా జరిగేట్టు చూడగలనని ఆయన హామీ ఇచ్చారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పాగి సీతారామరాజు, సర్వశ్రీ వి. పాలవెల్లి, కె. వి. సత్యనారాయణరాజు ప్రభృతులు కూడా ప్రసంగిస్తూ ప్రధాని ఆర్థిక సహకారం వల్ల ప్రయోజనాలను వివరించారు.

కరీంనగర్‌లో ప్రకృతి వైద్యశాల

మంత్రి శ్రీ కె. రాజమల్లుచే ప్రారంభం

కరీంనగర్, అక్టోబరు 19—ఇక్కడ ఏర్పాటైన ప్రకృతి వైద్యచికిత్సా కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ఈనెల 16 న ప్రారంభోత్సవం చేస్తూ దేశీయ వైద్యవిధానాలను ప్రభుత్వం శక్తికొద్దీ ప్రోత్సహించి వాటి అభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడుతుందని అన్నారు. ప్రకృతి వైద్యవిధానానికి ప్రభుత్వ గుర్తింపు లభించింది. ఈ రాష్ట్రంలోనేనని ఆయన చెప్పారు.

స్థానిక కృష్ణా బీడీ ఫ్యాక్టరీ యజమాని శ్రీ పిడ్డల రాజేశంకరీంనగర్‌లోని ప్రకృతి వైద్యచికిత్సాకేంద్రానికి భవన నిర్మాణానికై 10వేల రూపాయల విరాళం ప్రకటించారు.

సభలో రాష్ట్ర రవాణా, వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ జె. చొక్కారావు ప్రసంగిస్తూ కరీంనగర్‌లో ప్రకృతివైద్య చికిత్సాకేంద్రం స్థాపనకు డాక్టరు ఆమ రేందర్ చేసిన కృషిని గురించి ప్రస్తావించి ఆయనను అభినందించారు.

ఈ ఆస్పత్రివల్ల పండులుకూడా కానీ శక్తిలేని పేదలకు ప్రయోజనం చేకూరగలదన్న ఆశాభావాన్ని మంత్రి శ్రీ చొక్కారావు వ్యక్తంచేశారు. శ్రీ మురళీధరరావు (అడ్వకేట్) వందన సమర్పణ చేశారు.

గ్రామాధికారులకు సంక్షేమ నిధి సమస్య

విశాఖపట్నం సమావేశం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 19—గ్రామాధికారుల సంక్షేమ నిధి ఏర్పాటుచేయాలని ఇటీవల ఇక్కడ జరిగిన ప్రభుత్వోద్యోగుల, గ్రామాధికారుల సంఘటిత సంయుక్త సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. జయధారరెడ్డి అధ్యక్షతవహిస్తూ ప్రభుత్వానికి రావలసిన పన్నుల బకాయిలు త్వరగా వసూలు చేయవలసిందిగా గ్రామాధికారులకు విజ్ఞప్తిచేశారు.

పన్ను వసూళ్ళకు అవసరమైనట్లే అదనపు ఏర్పాటుని నియమించగలమని డి.ఆర్.ఓ. శ్రీ కె. సత్యరాజు చెప్పారు.

గ్రామాధికారుల సంఘం రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ ఉపన్యసిస్తూ, గ్రామాధికారులు నెలవుపై వెళ్ళే సందర్భంలో తామ సూచించిన వారిని ప్రభుత్వం నియమించక, తన ఇష్టం వచ్చినవారిని నియమిస్తున్నదని, ఈ పద్ధతి మారాలని విజ్ఞప్తి చేశారు.

సూపర్ బజార్‌లో స్మగుల్డ్ వస్తువుల స్టాక్ రిజిస్టర్ గల్లంతు

స్థానిక సూపర్ బజార్‌లో స్మగుల్డ్ వస్తువుల నిల్వల వివరాలు వ్రాసే స్టాక్ రిజిస్టర్ గల్లంతైనట్లు తెలుస్తున్నది.

సూపర్ బజార్ డైరెక్టరేట్ శ్రీ ఎం. వి. శర్మం, శ్రీ కె. బలరాంలను సంస్థ డైరెక్టర్లుగా నామినేట్ చేసింది.

శ్రీకాళహస్తిలో వృద్ధాశ్రమం ఏర్పాటు

శ్రీకాళహస్తి, అక్టోబరు 19—కంచి కామకోటి పీఠం ఆధ్వర్యాన జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్రస్వామి, శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి ఆశీస్సులతో శ్రీకాళహస్తి పట్టణం వృద్ధాశ్రమానికి ఇటీవల శ్రీ ఎస్. పరశురాం గురుకుల్ అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ జి.టి. నాయుడు ప్రారంభోత్సవం చేశారు.

వర్గీకృత ప్రకటన

ప్రకటన

యస్. వి. వి. యస్. కాలేజి చీరకలూరిపేట, గుంటూరుజిల్లా

ఇంగ్లీషు, ఎకనామిక్స్, కామర్సు మరియు పాలిటెక్స్‌లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. మొదటి లేక రెండవ తరగతులలో ఉత్తీర్ణులయి 60% మార్కులు గల పోస్టుగ్రాడ్యుయేట్ మాత్రమే దరఖాస్తు చేయవచ్చును. దరఖాస్తులు వారి యొక్క సర్టిఫికెట్ల ట్రూ కాపీలతో దినపత్రికలందాడునకు తి. 31-10-1975లోగా చేరునట్లు పంపాలి.

దరఖాస్తు యొక్క కాపీని డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్, గుంటూరి వారికి కూడా పంపాలి.

(సం) గ్రంథి అప్పారావు,
సెక్రటరీ పరియు కరస్పాండెంట్,
తి. 18-10-1975 చీరకలూరిపేట.

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు

1975 అక్టోబర్ 20 వ తేదీ నుంచి అమలులోకి వచ్చేలా 17-9-1975 నాటి నెంబరు 680 బోర్డు ప్రోసీడింగ్స్‌లో విద్యుచ్ఛక్తి రేట్లను ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు సవరించింది. వ్యక్తులు, సంఘాలు, సంస్థల నుంచి వచ్చిన అనేక విజ్ఞప్తులను పరిశీలించిన మీదట సవరించిన విద్యుచ్ఛక్తి రేట్లలో ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు కొన్ని మార్పులు చేసింది. ఇవి కూడా 1975 అక్టోబర్ 20 వ తేదీ నుంచి అమలులోకి వస్తాయి. ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డుకు చెందిన కార్యాలయాలలో ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు లభిస్తాయి. 1975 సెప్టెంబర్‌లో వార్తా పత్రికలలో ప్రకటించిన ప్రకటనకు ఈ సవరణవల్ల చేసిన మార్పులను ఈ కింది పేర్కొనడం జరిగింది.

హెచ్. టి. కేటగిరి—I

డిమాండ్ ఛార్జీలు, మార్పు లేదు.

ఎనర్జీ ఛార్జీలు:

మొదటి 100 000 యూనిట్లు / నెల	—	యూనిట్‌కు 21 పైసలు
తరువాత 100 000 యూనిట్లు / నెల	—	యూనిట్‌కు 19 పైసలు
తరువాత 18,00,000 యూనిట్లు/నెల	—	యూనిట్‌కు 18 పైసలు.
20,00,000 పైన యూనిట్లు/నెల	—	యూనిట్‌కు 15 పైసలు.

ముఖ్యమైనది :

అసలు అయిన వాడకం, లేదా బిల్డింగ్ డిమాండ్‌యొక్క ప్రతి కె. వి.ఎ.కు 50 యూనిట్లు వీటిలో ఏది ఎక్కువైతే దాని ననుసరించి ఎనర్జీ ఛార్జీలకు బిల్లుచేయడం జరుగుతుంది.

హెచ్. టి. కేటగిరి-II

తొలగించడం జరిగింది.

హెచ్. టి. కేటగిరి—III

దీనిని హెచ్. టి. కేటగిరి—II గా మార్పు చేయడం జరిగింది.

ఎల్. టి. కేటగిరి-I డొమెస్టిక్

మొదటి 200 యూనిట్లు / నెల	—	యూనిట్‌కు 40 పైసలు
200 పైన యూనిట్లు / నెల	—	యూనిట్‌కు 45 పైసలు
కనీస ఛార్జీలు	—	నెలకు అయిదు రూపాయలు

ఎల్. టి కేటగిరి-III- ఇండస్ట్రియల్

1) రైసుమిలులు, ఆయిల్ మిల్లులు, పిండి మిల్లులు, జిన్నింగ్ మిల్లులు, డెకోర్టికేటింగ్ మిల్లులు, ఎప్పుమిలులు, స్టోన్‌క్రషరు పరిశ్రమలకు చెందిన పైన, లేదా ఉమ్మడి పైన, అప్పుడప్పుడు విద్యుచ్ఛక్తి లోడ్డు పేర్కొనే ఆటువంటి ఇతరత్రా పరిశ్రమలకు.

వినియోగించబడిన అన్ని యూనిట్లకు	—	యూనిట్‌కు 35 పైసలు
కనీస ఛార్జీ	—	కాంట్రాక్టెడ్ లోడ్‌కు చెందిన ప్రతి హార్స్ పవర్‌కు, నెలకు పది రూపాయలు.

2. పైన (1) లో పేర్కొన్న పరిశ్రమలు కాక ఇతర పరిశ్రమలకు:

వినియోగించిన అన్ని యూనిట్లకు	—	ప్రతి యూనిట్‌కు 32 పైసలు
కనీస ఛార్జీలు	—	కాంట్రాక్టెడ్ లోడ్‌లోని ప్రతి హార్స్ పవర్‌కు, నెలకు పది రూపాయలు.

ఇతర మార్పులు:

1. ఎల్. టి. కేటగిరి I డొమెస్టిక్ విషయంలో కస్టమర్ ఛార్జీలను నెలకు మూడు రూపాయల నుంచి రెండు రూపాయలకు తగ్గించారు.
2. 30 రూపాయల నుంచి 70 రూపాయల వరకు వుండే ఫ్యూజ్‌లు వేయడానికి విధించే ఛార్జీల స్థానంలో హెచ్. టి కేటగిరి వినియోగదారులకు నెలకు 15 రూపాయల చొప్పున కస్టమర్ ఛార్జీలను ప్రవేశపెట్టారు.
3. హెచ్. టి కేటగిరి—I వినియోగదారుల విషయంలో ఫ్యాక్టరీ ఆవరణలో దీపాలు, ఫ్యాన్లకు వినియోగించవలసిన మొత్తం విద్యుచ్ఛక్తి వాడకంపై పరిమితిని అయిదు శాతంనుంచి ఎది శాతానికి పెంచారు.
4. వినియోగదారుల గరిష్ఠ కనెక్టెడ్ లోడ్, కాంట్రాక్టెడ్ డిమాండ్ కంటే ఒకటిన్నర రెట్లు మించరాదన్న హెచ్. టి. టారిఫ్‌లలోని రెండవ నిబంధనను తొలగించడం జరిగింది.
5. 100 కె. వి. ఎ. అంతకంటే తక్కువ కాంట్రాక్టెడ్ డిమాండ్ వున్న హెచ్. టి. వినియోగదారుల విషయంలో మీటర్ అద్దెను నెలకు 150 రూపాయల నుంచి 100 రూపాయలకు తగ్గించారు.
6. హెచ్. టి. వినియోగదారుల విషయంలో కాంట్రాక్టెడ్ డిమాండ్‌ను అయిదు శాతం వరకు పెనాల్టీ లేకుండా అధిగమించడానికి తిరిగి వీలు కల్పించారు.
7. ప్రస్తుతం వున్న కాంట్రాక్టెడ్ డిమాండ్స్‌లో 20 శాతం తగ్గించే సౌకర్యాన్ని, బిల్డింగ్ డిమాండ్‌లో చేసిన మార్పుల పరితంగా హెచ్. టి. వినియోగదారులు కల్పించడం జరిగింది.
8. హెచ్. టి. వినియోగదారుల విషయంలో ప్రారంభ వినియోగపు డిపాజిట్, అదనపు వినియోగపు డిపాజిట్లను రెండు నెలవారీ వాయిదాలలో చెల్లించే సౌకర్యాన్ని కల్పించారు.
9. ఎల్. టి. ఇండస్ట్రియల్ కేటగిరికింద ఒక మోటారుకంటే ఎక్కువవున్న సర్వీసుల విషయంలో కనెక్టెడ్ లోడ్‌లో 60 శాతంకంటే తక్కువ కాకుండా కాంట్రాక్టెడ్ లోడ్ ప్రకటించే పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టారు.
10. కొన్ని నిర్దిష్టమైన కొత్త ఎల్. టి. పరిశ్రమల విషయంలో ఉత్పత్తి ప్రారంభం అయిన నాటినుంచి మొదటి మూడేండ్ల కాలానికి 25 శాతం రాయితీ ఇచ్చే పద్ధతి ప్రవేశపెట్టారు.

(ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అనుమతితో)

కార్యదర్శి.

ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె. వి. కృష్ణకుమారికి తెనాలిలో శ్రీ అరవింద సాహిత్య సేవాసమితి సన్మానం జరిపిన సందర్భంలో కోశాధికారి శ్రీ జి. సత్యనారాయణ రచయిత్రికి ఆమె ఛాయా చిత్రాన్ని బహూకరిస్తున్న దృశ్యం

కర్నూలు జిల్లాలో భారీ వర్షాలవల్ల పంటలకు ముప్పు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబరు 19— కర్నూలులో అధిక వర్షాలు పడ్డాయని గత జూలై నెల నుంచి వర్షాలు పడుచుకుండా కురుస్తున్నాయని మొన్న 33 మిల్లీ మీటర్లు, నిన్న 42 మిల్లీ మీటర్ల వర్షం పడ్డదని, ఇప్పటికి ఆకాశం కారు మబ్బులతో నిండి వున్నదని, ఇంకా వర్షం కురుస్తూనే వున్నదని పెక్కు వీధులు జలమయమయ్యాయని కర్నూలు జిల్లా ఆపిటియేటింగ్ కలెక్టర్ శ్రీ టి. జె. పాల్మన్ విన్న ఇక్కడ విలేకరులకు తెలిపారు.

కె.సి. కెనాల్ పరదల కాకిడికి లోను కాకుండా వుండేందుకు కాలువ నీటి మట్టాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకోవలసిందని జిల్లా అధికారులు పి.డబ్ల్యూడి. అధికారులను కోరారు.

కర్నూలు—కడప కాలవలోని మురుగు నీటిని తొడిపోయడంవల్ల శ్రీరామనగర్‌లోని గుడిసెలు నీటిలో మునిగిపోయాయి. కర్నూలుపట్టణంలోని పెక్కుమట్టి మిద్దెలు కూలిపోతున్నాయి. ఈసంఘటనలో ఎవరికి ప్రాణహాని కలుగలేదని తెలియవచ్చింది.

అపిషియేటింగ్ కలెక్టరు శ్రీ పాల్మన్ జిల్లా పైర్ల పరిస్థితి గురించి ప్రస్తావించి పరిస్థితి బాగానేవున్నదని, వర్షాలవల్ల అవి దెబ్బతిన్నట్లు వార్తలు ఏమీ అందలేదు, అని అయితే ఎర్రనేల తూములలో వేసిన వేరుశనగ పైర్లకు ముప్పు వాటిల్లిందని, దీనివల్ల 20 శాతం వేరుశనగ పంట దెబ్బతినగలదని అందనా వేసినట్లు తెలిపారు. నల్ల ప్రతి నేల భూములలో ఆలస్యంగా వేసిన వేరుశనగ పైర్లు దెబ్బతిన్నాయని, దీనివల్ల పంట దిగుబడి 25 శాతం మేరకు తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు.

ఖరీఫ్ పంటల కాలంలో జొన్నసాగు ప్రాంతంలో వేసిన పైర్లు పూతపూసే స్థితిలో వున్నాయని ఈ వర్షం కారణంగా అవి దెబ్బతినగలవని సందేహించవలసి వస్తున్నదని, మొత్తం జొన్నసాగు ప్రాంతంలో వేసిన పైర్లలో 30 శాతం దెబ్బతినగలవని అన్నారు. కొర్రపంటలు కోతలకు సిద్ధంగా వున్నవని, వర్షంవల్ల వాటి కోతలు ప్రారంభం కాలేదని వర్షాలవల్ల 50 శాతం కొర్ర పైర్ల పంట దెబ్బతినగలదని అందనావేసినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఆయన ప్రతి పంటల పరిస్థితి గురించి వివరిస్తూ ముంగారి సీజన్‌లో వేసిన ప్రతి పైర్లు కొర్రిగాను, హిగారి సీజన్‌లో వేసిన ప్రతి పైర్లు బాగాను తెగుళ్ళ వల్ల దెబ్బతినిపోయాయని, ప్రతిసాగు ప్రాంతంలో 50 శాతం మేరకు తిరిగి ప్రతి పైర్లు వేయవలసిన అవసరం ఏర్పడుతుందేమోనన్న భయాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నదన్నారు. సజ్జ పైర్లు కోతలకు సిద్ధంగా వున్నాయి.

ఈ సమయంలో పాటికి తెగులు సోకి దెబ్బతిన్నాయి. దీనివల్ల సజ్జ పంటకు 10 శాతం మేరకు నష్టంవాటిల్లే అవకాశం వున్నదన్నారు.

ఈ వర్షాలవల్ల మిర్చి, పొగాకుపైర్లు బాగాదెబ్బతిని పోయాయని, నల్ల నేలతూములలో రాబీ పంటలకొలవు జొన్న పేరు వేయడానికి వ్యవధి లేకపోయిందని శ్రీ పాల్మన్ తెలిపారు. ఈ వర్షాలు ఇక ముందుకూడా కురిస్తే జొన్నపైర్లు వేసే రైతులు ఇతర పెట్టుపైర్లు కంటే మొదలైనవి వేసుకొనే స్థితికి వచ్చే సూచన వున్నట్టు తెలుస్తున్నది.

తాళ్లరేవు పాంతంలో పెక్కురోడ్లు బాగుసేత

సమితిచేత నిధుల కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబరు 19— తూర్పు గోదావరి జిల్లా తాళ్ళరేవు సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల సమితి ప్రెసిడెంటు శ్రీ మెట్ల వీరయ్యచౌదరి అధ్యక్షతన జరిగినది.

సమితి సమాజ వికాస కార్యక్రమాలకు, వ్యవసాయానికి 14 వేలు, పశుపోషణకు అయిదు వేలు, రహదార్లకు రెండు వేలు, సాంఘిక విద్యకు వెయ్యి రూపాయలను వీరు కేటాయించారు.

సమితిలోని రహదార్లకు 20 పైసల గ్రాంటునుంచి పోలేశ్వరపద్ద బ్రిడ్జి నిర్మాణానికి 15 వేలు, అయ్యవరం, మత్సుమిల్లి వయా బందనపూడి రోడ్డు బాగుసేతకు 15 వేలు, కరవ, అరటకర్ల రహదారి బాగుసేతకు 20 వేలు, వేళంగి, కాపవరం, ఎనమదల వయా నిరిపురం రోడ్డుకు 15 వేలు, కోరంగి కాల్వనుంచి అండంగి రోడ్డు బాగుసేతకు 30 వేల రూపాయలను కూడా వీరు కేటాయించారు.

ఇండ్లస్థలాలు

కాకినాడ, అక్టోబరు 19— ఇక్కడకు 22 కిలోమీటర్ల దూరాన చింతవల్లిలో 26 మంది హరిజనులకు మొన్న ఇండ్లస్థలాల పట్టాలను రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ ప్రొద్దుటూరు నరసారెడ్డి బహూకరించారు.

తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ రేపాక్క తిరుపతిరావు సభకు అధ్యక్షత వహించారు. శాసన సభ్యులు శ్రీ చెరుకువాడ వెంకటరత్నం సభను ప్రారంభించారు.

"హైకో ఫ్యాబ్రిక్స్" శాఖ

కాకినాడ, అక్టోబరు 19— పెద్దాపురం తాలూకా వీరవరంలో మంత్రి మొన్న శ్రీ నరసారెడ్డి హరిజన, వెనుకబడిన తరగతులకు చెందిన కుటుంబాలవారికి 233 ఇండ్లస్థలాల పట్టాలను బహూకరించారు.

అంతకుముందుకు మంత్రి శ్రీ నరసారెడ్డి పెద్దాపురంలో "హైకో ఫ్యాబ్రిక్స్" శాఖకు ప్రారంభోత్సవంచేస్తూ, ఆధునిక రీతులలో వస్త్రాలను ఉత్పత్తి చేయవలసినదిగా "హైకో" వారికి సూచించారు.

హైకో ఫ్యాబ్రిక్స్ సంస్థ చైర్మన్ శ్రీ వి. శ్రీరాములు స్వాగతం పలికారు. చివరలో వర్కర్ ఇన్—చార్జ్ సయీద్ తుర్బుల్ హసన్ వందన సమర్పణం చేశారు.

'నెప్టా' పోటీల ఫలితాల వివరాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, అక్టోబరు 19— "నెప్టా" సంగీత, నృత్య కళోత్సవాలను ఇటీవల స్థానిక టౌన్‌హాల్‌లో ప్రఖ్యాత సినీ సంగీత దర్శకులు శ్రీ చక్రవర్తి ప్రారంభించారు. సభకు శ్రీ ఆర్.వి.ఎస్. రెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీ కె.వి. సుబ్బారెడ్డి, శ్రీ పొమ్మిన సుబ్రహ్మణ్యం ఉపన్యసించారు.

మరునాడు ఏర్పాటుచేసిన ఎత్తికా విలేకరుల గోష్ఠిలో సినీనటులు శ్రీ రావు గోపాలరావు, కుమారి కాంచన వాల్గొన్నారు. 'నెప్టా' అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి తేనీటిపందు చేశారు.

బహుమతి ప్రదానోత్సవ సభకు డాక్టరు కె.జవాడి గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. కుమారి కాంచన బహుమతి ప్రదానం కావించారు. శ్రీ గోపాలరెడ్డి, శ్రీ రావు గోపాలరావుకు, పత్రికా రచయిత శ్రీ శ్రీనివాస్‌కు సన్మానం చేశారు.

ఫలితాలు

తెలుగు సినిమా సంగీతం ప్రథమ బహుమతి: శ్రీగోశె వీరాస్వామి-అమ్మంగి, లలిత సంగీతం: శ్రీ జె. హెర్బర్ట్ విల్సన్ రేడియోగుంట-హిందీసినిమాపాటలు: ఎస్ వి. కైలి-నెల్లూరు, సి కార్డ్ డ్యాన్స్: హెచ్. ఉజీ వందనం-దాయదుర్గ, హిందూస్థానీ: కుమారి పైదేహి-మద్రాసు, భరత నాట్యం: తిరాజ వేదకుమారి ఏలూరు.

విజయనగరంలో శ్రీ ఈమని శంకరశాస్త్రికి సన్మానం

విజయనగరం, అక్టోబరు 19— ప్రఖ్యాత వైణిక విద్వాంసులు 'సంగీత' ఈమని శంకర శాస్త్రికి స్థానిక ఫ్రెండ్సు మ్యూజ్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఇటీవల టౌన్ హాల్‌లో ఘనంగా సన్మానం జరిగింది. సభకు శ్రీ కె. వి. శాస్త్రి అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ అండలూరి సోమేశ్వరరావు ముఖ్య అతిథిని పరిచయం చేశారు. శ్రీమతి కె.అంబుజవల్లి సన్మాన పత్రాన్ని చదివారు. సంఘం తరపున డాక్టరు డి. బి ఎం. మహాదేవదేశాయి శ్రీ శంకర శాస్త్రికి, శ్రీ కె.వి.ఎస్.మూర్తి మృదంగ విద్వాంసులు శ్రీ వి. కమలాకరరావుకు దుశ్శాలువలను బహూకరించి, సత్కరించారు.

శ్రీ కె. ఎల్. ఎస్. ప్రసాద్ గుప్త వందన సమర్పణతో సభ ముగిసినది.

శ్రీ ఈమని శంకరశాస్త్రి వీణ కచేరీ చేశారు.

జమ్ముల మడుగు తాలూకా గ్రామంలో 7 గురికి జలగండం

బావిలో పడిన ఫలితంగా ఇద్దరి మృతి: ఐదుగురు స్పృహ కోల్పోయిన పరిస్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, అక్టోబరు 19— జమ్ముల మడుగు తాలూకా మోరగుడి గ్రామంలో మొన్న సాయంత్రం ప్రమాదవశాత్తు బావిలో పడిపోయిన ఏడుగురిలో ఇద్దరు మృతి చెందారని, ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా వున్నదని ఇక్కడికి అందిన వర్తమానంవల్ల తెలుస్తున్నది. ఆందోళనకరమైన పరిస్థితిలో వున్న వ్యక్తిని అదికాదులు చికిత్స నిమిత్తం జమ్మలమడుగులోని కాంప్‌బెల్ ఆస్పత్రిలో చేర్చారు.

12 సంవత్సరాల బాలుడు నీరు తెచ్చుకొనడానికి బావికి వెళ్ళి దానిలో ఎడిపోయిన దని, అతనిని కాపాడడానికై ఒకరి తరువాత ఒకరు అక్కడికి వెళ్ళినవారు మరో ఆరుగురు కూడా బావిలో ఎడిపోయారు వారందరు అక్కడ తొడలోతు నీటిలో చిక్కుపడి పోవడం వల్ల వారు అందరు బావి నుంచి బయటకు రాలేక పోవడమే కాక, ఊపిరాడని స్థితికి వచ్చి, స్పృహ కోల్పోయారని ఇక్కడికి అందిన సమాచారంలో తెలిపారు.

ఈ సమాచారం అందగానే ఆర్. డి. ఓ. పోలీసు ఇన్స్‌పెక్టర్ సబ్ ఇన్స్‌పెక్టరు, ఫైర్ సర్వీసు ఉద్యోగులు మోరగుడి గ్రామానికి వెళ్ళి బావినుంచి ఏడుగురిని బయటకు తీసి, వారిని క్యాంప్‌బెల్ ఆస్పత్రికి తీసుకొని వెళ్ళారు.

ఈ ఏడుగురిలో ఇద్దరు మృతిచెందారు. మిగతా ఐదుగురిలో ఒకని పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్టు తెలుస్తున్నది.

రాత్రి పొద్దుపోయిన తరువాత, జిల్లా కలెక్టరు ఈ సమాచారం తెలుసుకొని, ఆ బావిలోని కొంత నీటిని శాంపిల్‌గా తీసుకొని కెమికల్ పరీక్షకు పంపవలసిందని, బాధితులు కోలుకునేందుకై వారికి తక్షణం సహాయం అందేటట్టు చూడాలని, వారి క్షేమ సమాచారం గురించి ఎప్పటికప్పుడు తనకు తెలియచేయాలని ఆర్. డి. ఓ.కు, జమ్మలమడుగు తహసిల్దారుకు ఉత్తర్వులు జారీ చేశారు.

ఆర్. డి. ఓ. తన క్రింది పోలీసు అధికారులు ఆ రాత్రి మోరగుడి గ్రామానికి హుటాహుటిగా వెళ్ళి బాధితులను కాపాడి వుండకపోతే ఆ గ్రామంలో పెద్ద ఘోరం జరిగిపోయి వుండేది అని జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. పి. రాజన్ అన్నారు.

ప్రాణాపాయస్థితిలో వున్న వారిని కాపాడడానికి తక్షణ చర్యలు తీసుకున్న ఆర్. డి. ఓ. మ. పోలీసు అధికారులను, తదితరులను ఆయన అభినందించారు.

పల్లెలు-బస్తీలు

శ్రీకాళహస్తి

దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్థానికనృత్య నికేతన్ విద్యార్థినులు భరతనాట్య, నృత్య నాటక ప్రదర్శనలు జరిపారు. చిరంజీవులు ఎల్. కిరణ్మయి, ఎల్. కృష్ణశ్రీ, సరళ, సీత, పద్మ, శ్రీ కుమారి, మహాలక్ష్మి, గీత శ్రీనివాసులు పాల్గొన్నారు. నృత్యనికేతన్ నిర్వాహకులు శ్రీ ఎల్. భాస్కర్, శ్రీమతి ఎల్. శ్యామలాదేవి భరతాచార్యులు శ్రీ బాగవతి కృష్ణకుమార్ పర్యవేక్షించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీ జి. టి. నాయుడు ప్రధానార్చకులు, శ్రీ వరకుతరామ గురుకుల కళాకారులను అభినందించారు. శ్రీయుతులు జి. వి. నరసింహం, కె. వెంకటసుబ్బ

ది కృష్ణా డిస్ట్రిక్టు కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్,
విజయవాడ.

వేలం నోటీసు

తేది : 15-10-1075

ది కృష్ణా డిస్ట్రిక్టు కో - ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ లి., విజయవాడ వారి 1219 T.M. బెంజి 1966 మోడల్ వారి (9407) నిం. 28-10-75 తేదీ సాయంత్రం 3-00 గం॥కు వేలముద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

మరిన్ని వివరములకు శ్రీ లక్ష్మీటాకీసు (గవర్నర్‌పేట) ఎదుటగల మా ఆఫీసు పనిచేయువేళయందు విచారింపగలరు.

(సం) ఆడుసుమల్లి
సూర్యనారాయణరావు,
ప్రెసిడెంటు.

(సం) జి. జీవరత్నం,
జనరల్ మేనేజరు.



నా వివాహమై 14 సంవత్సరాలు అయినది. కాని, సంతానం కలగలేదు. నేను, పెద్ద పెద్ద ఆసుపత్రులలో ఢిల్లీ-మీరట్-ఆగ్రాలలో చికిత్స పొంది చాలా డబ్బు అప్పుపెట్టినాను. కాని ఫలితము దక్కలేదు. ఒక దినము నా స్నేహితుడొకడు, డాక్టరు కె. ఎస్. సైని, ఎం.ఎ.ఎం.ఎస్, (పంజాబ్) లేడీ డాక్టరు చంపాసైని, ఎం.ఎ.ఎం.ఎస్. (పంజాబ్) వారి సంతాన ఆసుపత్రి-20-బి, ప్రహ్లాద్ మార్కెటు, కరోల్‌బాగ్-ఢిల్లీకి వెళ్ళి, వారివల్ల చికిత్సపొందమని సలహా యిచ్చాడు. అంతట నేను, నా భార్య సహితం, వారివద్దకు వెళ్ళి చికిత్స పొందినాము. వారి చికిత్సవల్ల 6 మాసములలో మాకు ఆశాకిరణము కలిగినది. 4-8-74 వ తేదీని ఒక ఎకాళమానమైన మగశిశువు మాకు జన్మించెను. అప్పుడు మా గృహము స్వర్గమయమైనది. పదవ డాక్టరుగారు యదార్థమైన శాస్త్రీయ (సైంటిఫిక్) పద్ధతిన చికిత్స జరుపుచున్నారు. సంతాన విహీనులైన దంపతులు, పదవ డాక్టరు కె. ఎస్. సైని, లేడీడాక్టరు చంపాసైని గార్ల వద్దకు వెళ్ళి, వారి గత 25 సంవత్సరముల అనుభవమువల్ల కలిగే లాభమును పొందగలరని, నేను సలహా ఇచ్చుచున్నాను. అట్టివారు పదవ డాక్టరుల చికిత్సవల్ల తప్పకుండా ఫలితమును పొందగలరని నొక్కి చెప్పుచున్నాను. ఈ సర్టిఫికెటుతో నాకు కలిగిన చంద్రబింబము లాంటి కుమారునితో నా భార్య తీయించుకున్న ఫొటో యివ్వబడినది.

నా చిరునామా
ఓంప్రకాశ్ జైన్,
28/9-లాల్ క్వార్టర్సు
హపూర్‌రోడ్-గాజియాబాద్.
ఉత్తరప్రదేశ్.

సంతాన్ హాస్పిటల్

డా॥ కె. ఎస్. సైని
యం.ఎ.యం.యస్. (పంజాబ్)
స్త్రీ, పురుషుల వంధత్వంలో నిపుణులు

మీ స్వంత నగరములో మిమ్మలను సంప్రదించుటద్వారా ఈ అవకాశాన్ని వినియోగించుకొనగలరు.

కార్యక్రమము :

విశాఖపట్నంలో

శ్రీ వెంకట పద్మావిలియం, అబిడ్‌నగర్, అక్కాయపాలెం బ్రిడ్జి దగ్గర, విశాఖపట్నం-4.
1-10-75 నుండి 24-10-75 వరకు
4-11-75 నుండి 11-12-75 వరకు

ఢిల్లీలో

(హెడ్డాఫీసు)
20-B, ప్రహ్లాద్‌మార్కెట్, కరోల్‌బాగ్, న్యూఢిల్లీ-5 ఫోన్ : 565152.
27-10-75 నుండి 5-11-75 వరకు
16-12-75 నుండి 21-12-75 వరకు

విజయవాడలో

శ్రీ రాజ రాజేశ్వరి విలియం, పోస్టాఫీసు రోడ్, మేరిస్టెల్లా స్కూలు కళాశాల ఎదుట, విజయవాడ-3.
17-11-75 నుండి 21-11-75 వరకు
8-1-76 నుండి 6-1-76 వరకు

రాజమండ్రిలో

సంతాన్ హాస్పిటల్, ఇంటి నెం. 12, గాంధీపురం, నెం. 1. పోస్టాఫీసువద్ద, రాజమండ్రి-3.
25-11-75 నుండి 30-11-75 వరకు
11-1-76 నుండి 16-1-76 వరకు

పని వేళలు: ఉ॥ గం. 10-00ల నుంచి
సా॥ గం. 4-00ల వరకు

సంవత్సర మంతటా అన్ని కేంద్రాలకు పర్యటన చేస్తారు.

Parvin India

టిక్కెట్టు లేని ప్రయాణికులనుంచి 1832 జరిమానా వసూలు

హైదరాబాదు, అక్టోబరు 19—రైల్వేల సహాయసంఘం స్థాయిసంఘం వలంటీరు సభ్యులు శ్రీ ఎం. వి. నాయుడు, మిస్ మేరినాయుడు వర్యవేక్షణలో ఆగ్నేయ రైల్వే అధికారులు ఈ నెల 4, 5 తేదీలలో విజయవాడ, గుంటూరులలో రైళ్ళలో టిక్కెట్లు లేకుండా ప్రయాణంచేస్తున్నవారిని ప్రత్యేకంగా తనిఖీ చేశారు.

ఈ ప్రత్యేక తనిఖీలలో టిక్కెట్టు లేకుండా ప్రయాణంచేస్తున్న 77 మంది మంచి, తక్కువ దూరాలు చెప్పించి పరకులు రవాణాచేస్తున్న 33 అభియోగాల సందర్భంగాను రు. 1,832-85లను అధికారులు వసూలుచేశారు.

న్యూజిలెండ్‌పై ఇండియా హాకీజట్టు ఘన విజయం

వెల్లింగ్టన్, అక్టోబరు 19—ఆక్లాండ్‌లో నిన్న జరిగిన హాకీ టెస్ట్ పోటీలో ఇండియా, న్యూజిలాండ్ జట్టుపై 4-2 స్కోరుతో తొలి విజయం సాధించింది.

ఆట ఆఖరులో స్కోరు అధిగమించడానికి న్యూజిలెండ్ జట్టు ఎంతో ప్రయత్నించినప్పటికి ప్రయోజనం లేక పోయింది.

ఇండియా జట్టులో ఫిలిప్స్ రెండు గోల్సు, శ్రీ పాలర్, శ్రీ గోవింద చెరొక గోలు చేశారు.

హైదరాబాద్—కేరళ రంజీ క్రికెట్ పోటీలు

తిరువేంద్రం, అక్టోబరు 19—ఇక్కడి యూనివర్శిటీ స్టేడియంలో కేరళ—హైదరాబాద్ జట్ల మధ్య జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో నిన్న తొలి రోజున కేరళ జట్టు 111 పరుగులకు అంతాఔటయ్యారు.

హైదరాబాద్ జట్టులో రామనారాయణ్, నాసీర్ మెహతాలు అద్భుతంగా బౌలింగ్ చేశారు.

లంచ్ తర్వాత కొద్దిసేపటికి రామనారాయణ్ 33 పరుగులకు ఆరు వికెట్లు తీసుకోగా, నాసీర్ మెహతా 27 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టాడు.

హైదరాబాద్ జట్టు మొదటి ఇన్నింగ్స్ ఆట కేవలం 35 నిమిషాలు జరిగింది. ఓపెనర్ శ్రీ జయంతిలాల్ ఐదు పరుగులకే ఔటయ్యాడు.

సి. కె. నాయుడు క్రికెట్ టోర్నమెంట్

బెంగుళూరు, అక్టోబరు 19— తమిళనాడు, కర్ణాటక జట్ల మధ్య మూడురోజులు జరిగిన సి. కె. నాయుడు దక్షిణ మండలం క్రికెట్ టోర్నమెంట్ నిన్న డ్రాగా అంతమయ్యింది.

పరిశ్రమల వికేంద్రీకరణకు అదనపు సౌకర్యాలు

పక్షం రోజులలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 19—రాష్ట్రంలోని లోతట్టు ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడానికై ముందుకు వచ్చేవారికి ప్రస్తుత సౌకర్యాలకు అదనంగా మరి కొన్ని సౌకర్యాలు కల్పించడానికి పదిహేను రోజులలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. జనారెడ్డి వెల్లడించారు.

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి ఒకే చోట కేంద్రీకృతం కాకుండా, పరిశ్రమల వికేంద్రీకరణకు ఇలాంటి నిర్ణయం అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదని మంత్రి అన్నారు.

హైదరాబాద్‌కు 33 కిలో మీటర్ల దూరంలో మెదక్ జిల్లాలో వున్న పటన్‌చెరువులో 'సాయి ఆటోమాటిక్ బ్రిక్స్ అండ్ కెమికల్స్' కర్మాగారానికి శ్రీ జనారెడ్డి నేటి ఉదయం శంకుస్థాపన చేస్తూ ఈ విషయం తెలిపారు.

పశ్చిమ తెలంగాణా ప్రాంతీయాభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ సి. జగన్నాథరావు అధ్యక్షత వహించారు.

ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించే పరిశ్రమలు అన్ని ప్రాంతాలలో విస్తృతంగా నెలకొల్పాలని మంత్రి శ్రీ జనారెడ్డి అన్నారు.

పటన్‌చెరువు ప్రాంతంలో వున్న భూములను, ఇతర రాష్ట్రం నుంచివచ్చి పరిశ్రమలు నెలకొల్పే వారికి మాత్రమే పరిమితంచేస్తే బాగుంటుందన్న ఆలోచన ప్రభుత్వానికి వున్నదని, రాష్ట్రంలోని పారిశ్రామిక వేత్తలు లోతట్టుప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పేట్లు వారిని ప్రోత్సహించవచ్చునని మంత్రి పేర్కొన్నారు.

ప్రాంతీయాభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ సి. జగన్నాథరావు ప్రసంగిస్తూ, పటన్‌చెరువు ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రోత్సహించి, ఆ ప్రాంతం స్వరూప స్వభావాలనేమార్చి పారిశ్రామికంగా అభివృద్ధిజరగడం సంతోషకరంగా వున్నదని, తెలంగాణా ప్రాంతంలో ఇంకా ఎక్కువ పరిశ్రమలు నెలకొల్పాలని, అభివృద్ధి సంఘం అధ్యక్షులుగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

తొలుత ఫ్యాక్టరీ పాలకవర్గం చైర్మన్ శ్రీ ఎ. పి. రంగనాథస్వామి సభికులను స్వాగతం చెప్పారు.

దేశంలో ఇలాంటి ఇటుకల ఫ్యాక్టరీలలో ఇది నాలుగవది, దాదాపు 70లక్షం పెట్టుబడితో ప్రారంభమయ్యే ఈ ఫ్యాక్టరీ 1976 జూన్‌నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుందని, సంవత్సరానికి 200 లక్షం ఇటుకలను ఉత్పత్తిచేయవచ్చునని ఆయన తెలిపారు.

సంస్థ ఆర్థిక సహాయదారు శ్రీ పి. ఎస్. రావు కృతజ్ఞతాభివందనలు తెలిపారు.

వేరుశనగనూనె, తిను బండారాలలో కల్తిచేసినందుకు జరిమానా

హైదరాబాద్, అక్టోబరు 19— వేరుశనగనూనె కల్తీచేసినందుకు పి. సత్యనారాయణకు, తేనే పదార్థంలో విషపదింపచిన రంగు వాడినందుకు మహమ్మద్ గౌసుద్దీన్, మీర్జాన్ షెల్లాంజి అనే వర్తకులకు పదవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికి వరసగా 300, 500 రూపాయల జరిమానా విధించారు. నగర పురపాలకసంఘం ఈ వర్తకులపై అభియోగాలు దాఖలుచేసింది.

శ్రీ టి. భీమశంకరంకు ఫిజిక్సులో పిహెచ్. డి.

హైదరాబాద్, అక్టోబరు 19— "స్టడీ ఆఫ్ డిఫెక్ట్స్ ఇన్ క్రిస్టల్స్" అనే పరిశోధన వ్యాసం ప్రాసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం కాలూకు, యూనివర్సిటీ సైన్సు కాలేజిలో ఫిజిక్స్ విభాగంలో రిసెర్చి స్కాలర్ శ్రీ టి. భీమశంకరం ఫిజిక్స్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం పిహెచ్.డి. డిగ్రీ పొందడానికి అర్హులయారని ప్రకటితమయింది.

ప్రకటన

విశాఖ పారిశ్రామిక, వైజ్ఞానిక, వ్యవసాయ ఎగ్జిబిషన్

16-11-1975 నుండి 27-12-1975 వరకు

మునిసిపల్ గ్రౌండ్స్, విశాఖపట్టణం.

మొట్టమొదటిసారిగా భారీ ఎత్తున ఏర్పాటులతో, భారతదేశములో అనేక రాష్ట్రములనుండి వచ్చే వివిధ రకముల స్టాల్స్ సమ్మేళనముతో, ప్రతీరోజు పైజ్ఞానిక, వినోద ప్రదర్శనములు నిర్వహింపబడును.

స్టాల్స్ కొరకు వెంటనే దరఖాస్తు చేయండి.

కె. వి. కామేశ్వరరావు, సెక్రటరీ.
ఎగ్జిబిషన్ సొసైటీ, విశాఖపట్టణం-2

రైలులో అక్రమంగా రవాణా చేస్తున్న బియ్యం స్వాధీనం

హైదరాబాద్, అక్టోబర్ 19— రైలులో కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా చేరవేస్తున్న ఒకటిన్నర క్వింటాల్ బియ్యాన్ని హైదరాబాద్ డిప్యూటీ తహసీల్దార్ జప్తీ చేసి, స్వాధీనంచేసుకున్నారు.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao Resident Editor Nandury Ramamohana Rao

ఆకాశవాణి

మంగళవారం, అక్టోబరు 21

విజయవాడ

ఉ॥ 8-20 వదలవాడ సత్యనారాయణ: వయొలిన్, 1-30 డాక్టరు గారి జవాబులు: డాక్టరు డి. పద్మ. "మారుతున్న సమాజంలో మహిళ": కె. నాగరాజారావు రచన, సా॥ 9-30 ఆంగ్లంలో ప్రసంగం, 10-00 "హనుమత్ సత్యాగ్రహం" వి. శివరామకృష్ణశర్మచే కథాకాలక్షేపం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6-40 మా కిముక్కావలి: శిష్టాసుబ్బారావు, 7-30 చి. తనీమ. 7-45 డాక్టరు ఎం. బాలమురళీకృష్ణ: గాత్రం. మ॥ 11-45 "మారుతున్న ప్రపంచం": రచన: కె. వి. సుబ్బారావు. సా॥ 7.30 "ఎర్లీ తాచి, రాని వంటకు రకాలు": పరిచయం. 7-45 చిత్రసీమ. 8-00 "ప్రేమించిన శత్రువు" నాటిక రచన: ఎస్. ఎస్. శ్యామసుందర్. 8.30 మీద కోరిన పాటలు. 9-45 సినిమా ట్యూన్లు. 10-00 కమలా రాఘవన్.

హైదరాబాద్—బి

ఉ॥ 9-00 మాటేటి మహీందర్: సితార్. సా॥ 8.05 "లక్షు ఉద్యోగోలో బాంకింగ్ సువిధాయే" ఎస్. సి. నాగర్-హిందీ ప్రసంగం. 8-35 ఇరానిగం. మధ ఆయాల్ బృందగానం. 9-00 మాటేటి మహీందర్: సితార్.

యువవాణి: 7-50 "తెనాలి రామకృష్ణ": కె. కామేశ్వరి ప్రసంగం. సా॥ 6-10 కల్పనా కిర్‌లోస్కర్: సితార్. 7-05 రవి ఫైన్ ట్యూన్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు సమర్పించు కార్యక్రమం.

విశాఖపట్టణం

సా॥ 12-40 విశాఖపట్టణం నేవల్ ఆర్మమెంట్ డిపో వర్కర్స్ సమర్పించు కదంబ కార్యక్రమం.

కడప

ఉ॥ 7-45 కూలమంగళం సోదరీమణులు: గాత్రం. 8-20 పుదుక్కోటై ఆర్. రామనాథన్: వయొలిన్. మ॥ 12.05 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం: గాత్రం. 1-10 చిత్ర జగత్తు.

మద్రాసు—ఎ

ఉ॥ 8-20 టి. వి. రత్నం: గాత్రం. మ॥ 2-30 సుకన్యా స్వామినాథన్: గాత్రం. సా॥ 5-10 అడియార్ కె. లక్ష్మి: గాత్రం. 8-00 తంజావూర్ జి. లక్ష్మణన్: వీణ

కుష్ఠువ్యాధి
కుదుర్చుటకు
సాధ్యమైనది.
బిషప్
కె. విజయరత్నం
ప్రకాశం నగర్,
రాజమండ్రి.

నేడే ప్రారంభం ఫ్లాష్‌కాపీ

జీరోస్టాట్ కాపీయింగ్ సెంటర్. 3/1, అరండలపేట-గుంటూరు-2
రూ॥ దిగువ నూచించిన ఏ పత్రములకైన జీరోస్టాట్ కాపీయింగు (xerostat) పద్ధతిని అనుగుణ్యముగా కాపీలు స్వల్ప వ్యవధిలో (3 నిముషములలో) తీసి ఇవ్వబడును. ఈ కాపీలకు ఎడిట్టేషను అవసరముండదు. దస్తావేజులు, డిగ్రీలు, మార్కుల జాబితాలు, బ్లూప్రింటులు మరియు కోర్టులకు, పారిశ్రామిక, వాణిజ్య పత్రములు.

హెడ్ ఆఫీసు : కాళేశ్వరరావురోడ్డు, విజయవాడ-2.

దీపావళి పండుగ సందర్భముగా
ప్రత్యేక రిబేటు!

ది. 5-10-75 నుండి 3-11-75 వరకు 15%+5% రిబేటు ఇవ్వబడును.

స్త్రీల సౌందర్యాభివృద్ధికి వలయు అసలైన వెండి జరీతో తయారయిన కంచి పట్టు చీరలు, లంగాలు, చోళీలు
కంచి ధరలనే విజయవాడ బ్రాంచీలో లభించును.
ఆదివారములు, పండుగ రోజులలో కూడా షాపు తెరచియుండును.

కంచి కామాక్షమ్మ పట్టు చేనేత కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్,

హెడ్డాఫీసు : కంచి, 168-A, గాంధీ రోడ్డు.
బ్రాంచి : దుసీదుపీఠి, ఏలూరురోడ్డు (సోనోవిజన్ బ్రక్కపీఠి) విజయవాడ-2.
బ్రాంచి : 27, 2వ అగ్రహారం, సేలం-1.

కె.ఎస్. పార్థసారథి, అధ్యక్షులు. | టి.ఇ. జ్ఞానసుందరం, బి.ఏ; కార్యదర్శి.

అక్టోబరు 24 విడుదల!

అగ్రశ్రేణి నటీనటుల సమ్మేళనంతో రూపొందించిన చిత్రం!

ధర్మేంద్ర
సంజీవ్‌కుమార్
ప్రేమ్‌నాథ్
మెహమూద్,
రంజీత్,
బిందు
హెలెన్, నటించిన



మేహన్ భాటియా సమర్పణ
ధోతీలూటా
జోకర్ పోషా
దర్శకత్వం: మేహన్ భాటియా
సంగీతం: శ్యామ్‌జీ ఘన్‌శ్యామ్‌జీ
చిత్రభారతి వారి చిత్రభారతి

నేడే రాజుబాబు పుట్టినరోజు!

విడుదలైన అన్నికేంద్రాలలో అత్యధిక కలెక్షన్లతో నడుస్తున్న చిత్రం...
పిచ్చోడి పెళ్ళి
చూసినవారంతా భళా రాజుబాబు శభాష్! విజయనిర్మల! శభాష్ రెడ్డీ! అంటున్నారు....

'పిచ్చోడిపెళ్ళి' నాయకీనాయకులతో దర్శకులు శ్రీ K.S. రెడ్డి విజయవాడలో జరిగిన అభినందన సభలోనూ

మళ్లీమళ్లీ రావాలి
ఈ రోజు
పువ్వులాగా నవ్వాలి
ప్రతిరోజు!
నవ్వులరాజుకు
మా శుభాకాంక్షలు!
శ్రీబాలాజీ ఎంటర్‌ప్రైజెస్
సోమనాథ్ కమర్షియల్ కార్పొరేషన్
భానుపిక్చర్స్
నటేష్ ఫిలింఎక్స్ఛేంజ్
సాజన్ ఫిలింస్
శ్రీభవానీశంకర్ ఫిలింస్
శ్రీఎస్.ఆర్.కె. కంబైన్స్
A.P. మూవీస్ * పద్మాలయ



టెక్స్‌మో
మోటార్ • పంపు సెట్లు
మోనోబ్లాక్ సెట్లు



TEXMO

టెక్స్‌మో ఇండస్ట్రీస్
భ్జానాంబికా యిల్స్‌పోస్టు • కోయంబత్తూరు 641029
పార్క్ రోడ్, విజయవాడ-520001
1-3-129, హిల్‌స్ట్రీట్, సికింద్రాబాద్-500003